నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
శుక్రవారం ఆగస్టు 23, 2024
www.navatelangana.com



ఏడాదిలోపు ప్రతీ ఎకరాకు సాగు నీరందించాలి

అధికారులు కాల్వలను, కెనాల్‌ను పర్యవేక్షించి సమగ్ర నివేదిక అందించాలి

విధుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు.

నీటిపారుదుల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఏడాదిలోపు అన్ని పనులు పూర్తిచేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ, చింతగట్టు క్యాంపులో గల నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఘనపూర్ నియోజకవర్గానికి దేవాదుల కాలువల ద్వారా నీరు అందించే విషయంపై నీటిపారుదశాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష నిర్వహించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేవాదుల ప్రాజెక్టు కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. జనగామ జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం వల్ల రానున్న రోజుల్లో రైతులు ఇబ్బందులు పడకుండా గోదావరి జలాలను పంటలకు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని రిజర్వాయర్ లైన ధర్మసాగర్ సౌత్ కెనాల్, నవబ్ పేట మెయిన్ కెనాల్, అశ్వరావు పేట రిజర్వాయర్ మరియు నష్కల్ నుండి పాలకుర్తి కెనాల్ తో పాటు గండి రామారాం రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూటరీలలో పేరుకుపోయిన పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ తో పాటు ఇతరత్రా పనులను గుర్తించడానికి వెంటనే ప్రతి ఒక్క ఇంజనీర్ స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి 15 రోజుల్లోగా వాటికి కావలసినటువంటి సమగ్రమైన రిపోర్టు తయారుచేసి అందించాలని కోరారు. నియోజకవర్గంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా పంటలకు సాగునీరు అందించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించా అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఈ అశోక్ వరంగల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు జనగాం ఎస్ఈ సుధీర్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని ఘటనపై పార్లమెంట్‌లో గళమెత్తుతా..

జూడాల ఆందోళనకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య సంఘీభావం



నవతెలంగాణ-వరంగల్

పశ్చిమ బెంగాల్‌లో పీజీ వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ వరంగల్ ఎంజీ ఎం ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థుల నిరసనకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కోల్‌కత్తాలో జరిగిన సంఘటన అత్యంత హేయమని ఎంపీ అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు న్నట్లు వెల్లడించారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలన్నారు. ఈ ఘటనలో బాధ్యు లైన నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించినప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని పేర్కొన్నారు. పార్లమెంట్ లోఈ ఘటనపై గళమెత్తుతానని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా వైద్యు లపై జరిగే దాడుల పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు ఏర్పాటు చేయాలని, దాడులకు పాల్పడే నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ మెడికల్ కళాశాలలు, హాస్పి టల్స్ లో భద్రతను పెంచి, వైద్యులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూడాల చేస్తున్న నిరసనకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

సమిష్టిగా గంజాయినితరిమికొడుదాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్



ప్రజలు, పోలీసులు సమిష్టిగా కలిసి వరంగల్ కమిషనరేట్ నుండి గంజాయి మహ మ్మారిని తరిమి కొడుదామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ప్రజలకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా నియంత్రణతో పాటు గంజాయి విక్రయ దారులు, వినియోగదారులను ఉక్కు పాదంతో అణివేయాలనే లక్ష్యంతో నూతనంగా 20మందికి పైగా పోలీ సు అధికారులు, సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ కంట్రోల్ టీం పనితీరుపై వరంగల్ పోలీస్ కమి షనర్ గురువారం ఓ పత్రికా ప్రకటన చేస్తూ దేశ భవిష్యత్తుయిన యువతను గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తూ, వారి కుటుంబాలను సమస్యల వలయంలోకి నెట్టివేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులు సైతం ఈ గంజాయి ఉచ్చు కు చిక్కుకొని వారి భవిష్యత్తు అంధకారం చేసు కోవడంతో పాటు, వారి తల్లిదండ్రులు వారిపై పె ట్టుకున్న ఆశలు గంజాయి లాంటి మత్తు పదా ర్థాల ద్వారా ఛిద్రమవుతున్నాయి. నేటి సమా జంలో ప్రమాదకారిగా మారిన గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టిడి చేయాలనే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, రిజర్వ్, సబ్ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బందితో నూతనంగా డ్రగ్స్ కంట్రోల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విభాగం ఏర్పాటు చేసిన నెల రోజుల్లోనే ఈ ప్రత్యేక టీం ద్వారా సత్ఫలితాలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా ఈ విభాగం ప్రారంభంలో ఇచ్చిన 8712584473 ఫోన్ నంబర్ ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా ముందుగా వచ్చి చిన్న మొత్తంలో గంజాయిని విక్రయిస్తున్న విక్రయదారులతో పాటు నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయిని సేవించే వారి వివరాలు పోలీసులకు సమాచారం అందించడం ద్వారా గంజాయి కంట్రోల్ టీం అధ్వర్యంలో గంజాయి విక్రయదారులు, వినియోగ దారులను అణిచివేసే ధోరణి ప్రారంభమైందన్నారు. ఈ విధంగా ప్రజలు ఇచ్చిన సమాచారంతో ఈ ముప్పై రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహలు, కోచింగ్ సెంటర్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద ఈ ప్రత్యేక విభాగం నిఘా పెట్టిందన్నారు. దీంతో చిన్నచిన్న మొత్తాల్లో గంజాయిని ప్యాకేట్లుగా మార్చి యువతతో పాటు, చదువుకున్న విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కొత్త వ్యక్తులు పక్క రాష్ట్రాల నుండి గంజాయిని వివిధ మార్గాల్లో రహస్యంగా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళతో పాటు, గంజాయి సేవిస్తున్న వారిని సైతం పట్టుబడ్డారు. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేసి 33మంది గంజాయి విక్రయదారులను అరెస్టు చేయడం జరిగిం దన్నారు. వీరి నుండి పోలీసులు సుమారు రూ.మూడు లక్షల విలువగల 11 కిలోల గంజాయి, ఆరు ద్విచక్ర వాహనాలు, 44 సెల్ ఫోన్లు, ఒక ట్యాబ్, రెండు ల్యాప్ ట్యాప్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో 68 మంది గంజాయి సేవిస్తున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారిని కౌన్సిలింగ్ ఇచ్చి వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించబడ్డారు. యువత భవిష్యత్తును నాశనం చేసి వారిని మత్తుకు బానిసలు మార్చేందుకు ఎవరైన గంజాయి విక్ర యాలకు పాల్పడితే వారిపై మరింత కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని. అలాగే గంజాయి సేవించే వారిపై చర్యలు తప్పవని, ఎవరైన గంజాయి విక్రయాలు, సేవిస్తున్నా సమాచారం వుంటే తక్షణమే 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబ డుతాయని సీపీ తెలిపారు.

పేదలందరికీ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు

నవతెలంగాణ-వరంగల్



పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లో గురువారం పత్రిక విలేకరుల సమక్షంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. స్లం ఏరియాలలో అంతర్గత రోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు. ఎవరైనా గుర్తింపు కోసం రాజకీయాలు చేయొద్దు గాని ప్రజలకు సేవ చేయాలన్నారు. గుర్తింపు కోసం నలుగురితో ఫోటోలు దిగితే అది గుర్తింపు కాదన్నారు. అలాంటి నాయకులు ఎవరైనా ఉంటే ఆత్మ పరిశీలన చేసుకోవాలని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్‌లోకి రావాలంటే వివిధ పార్టీల నుండి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలన్నారు. ఈసందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి పేదోళ్లకు సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయూబ్, మీసాల ప్రకాష్, గోపాల నవీన్‌రాజ్, చిప్ప వెంకటేశ్వర్లు, నదిమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రుణమాఫీ మోసంపై బీఆర్ఎస్ రణం..













రుణమాఫీ ఒక పెద్ద మాఫీయా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ - పర్వతగిరి

ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో వర్ధన్నపేట-ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి మీద మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి భారీ ధర్నా చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడారు. రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాట మాడుతుందన్నారు. మొదటగా రైతు రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరం అని చెప్పి, మళ్లీ మాట మార్చి కేబినెట్లో రూ.31 వేల కోట్లు సరిపోతాయని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.26 వేల కోట్లు మాత్రమే ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అలాగే ఈ సందర్భంగా రైతులు పిలుపునిచ్చినటువంటి ధర్నాకు తాము మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అందివ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈధర్నాలో వర్ధన్నపేట, పర్వతగిరి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,"రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గీసుగొండ:

అమాయకపు రైతులపై రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ రూ.రెండు లక్షల రుణ మాఫీ చేయకుండా రైతులను వంచించారని సీఎంపై మాజీ ఏంఎల్ఏ ధర్మారెడ్డి మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులే నన్ను ధర్నా చేయండి మీ వెనకాల మేము వుంటాం అన్ని విధాలా మద్దతు తెలుపుతామని అంటున్నారన్నారు. పూటకో మాట చెపుతూ రుణ మాఫీ చేయకుండా బూటకపు మాటలతో రుణ మాఫీ చేశామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. గాలికి వచ్చి ..గాలికి గెలిచిన ఎమ్మెల్యేకి పరకాల లో ఏ ఊరు ఎక్కడ వుందో తెలియదని ఏద్దేవా చేశారు. పరకాలలో ఎక్కడ మొత్తం రైతులకు రుణ మాఫీ అయిందో చూపించాలని, చర్చ కి సిద్ధమని దమ్ముంటే రావాలని రేవూరికి సవాల్ విసిరాడు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోలి రాజయ్య, గుర్రం రఘు, బోడకుంట్ల ప్రకాష్, రఘుపతి రెడ్డి, డోలే రమేష్, జయపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్, తుమ్మనపల్లి నరేష్, మంద రాజేందర్, సల్ల రాజ్ కుమార్, అవినాష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్:

రుణమాఫీ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు వరంగల్ తూర్పు లో నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో హెడ్ పోస్టఆఫీస్ సెంటర్ లో భారీ ధర్నా కార్య క్రమం నిర్వహించారు. మొదటగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి తదానంతరం భారీ ధర్నా కార్యక్రమం నిర్వ హించారు.ధర్నా లో నరేందర్ మాట్లాడుతు రైతుల పొట్టకొట్టి సంబురాలు చేసుకునే ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పింది రూ.40 వేల కోట్లు కాని మొన్న ప్రకటించింది రూ.17900 వేల కోట్లు కాని ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం రూ.7500 కోట్లు మాత్రమే. ఇలా దగా చేస్తూ మోసం చేస్తే మిగితా రైతుల పరిస్థితి ఏంటి మరి, ఈ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పేద ప్రజల జీవితాలతో ఆడు కుంటుందన్నారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థంలేని షరతులతో రైతులకు మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నరేందర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, సిద్ధం రాజు, టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు..

నర్సంపేట:

రుణ మాఫీ చేయకుండా ప్రభుత్వం రైతులను మోసగించిందని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు, మండలాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నామాల సత్యనారాయణలు అన్నారు. గురువారం రైతులకు రుణమాఫీ అమలు చేయకపోవడంపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అక్కడ నుంచి తెలంగాణ తల్లి విగ్రం వద్దకు చేరుకొని పాలభిషేకం చేసి ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణ మాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని లేనిఎడల మరిన్ని ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దలు శ్రీధర్ రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు ఎండీ.పాషా, దేవోజు తిరమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి, మండల, పట్టణ నాయకులు ఈర్ల నర్సింహారాములు, మచ్చిక నర్సయ్య మోటూరి రవి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుధర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షులు కొమ్ముల కర్నాకర్, కార్మిక విభాగం పట్టణాధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, బీరం నాగిరెడ్డి, పైసా ప్రవీణ్, ఆబోతు రాజు, రాయరాకుల సారంగం, రావుల సతీష్, పెరమండ్ల రవి, పెరమండ్ల ప్రభాకర్, పెండెం వెంకటేశ్వర్లు, దొంగల సురేష్, శివరాత్రి స్వామి, మేడిద శ్రీనివాస్, తోట సుదర్శన్, తరిగొప్పుల సతీష్, నల్లా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట:

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అర్హతలున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడం పై చెన్నారావుపేట మండల కేంద్రంలో ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పత్తి నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ రఫీ, మాజీ సర్పంచ్‌లు కుమారస్వామి, జయ జనార్ధన్ పార్టీ సీనియర్ నాయకులు యాకయ్య వెంకటేశ్వర్లు, కందిక విజయ్, సాదు నర్సింగరావు, సాంబయ్య, బోడ మురళినాయక్, మూడు రమేష్, సుదర్శన్, దేవ్‌సింగ్, కిరణ్, నవీన్, సుదర్శన్, సతీష్, సాగర్, రాజేందర్ రాజు, మల్లయ్య ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి:

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలోని క్రాస్ నేషనల్ హైవేపై టిఆర్ఎస్ మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బానోతు సారంగపాణి మాట్లాడుతూ రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని అప్పటిదాకా ప్రభుత్వంపై పోరాటం ఆగదన్నారు. రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులకు పోలీస్ సిబ్బంది నచ్చజెప్పి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీష్ శివాజీ, మండల పార్టీ ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్, ఆకుల సాంబారావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి మోహన్ రావు, బట్టు సాంబయ్య, బోట్ల పవన్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నెక్కొండ:

వ్యవసాయంలో రైతాంగానికి అండగా నిలిచేందుకు రైతులకు ఎలాంటి షరతులు లేని రుణమాఫీ చేయడమే రైతులకు పరమని అలాంటి రుణమాఫీనే ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ యత్నిస్తోందని నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.రెండు లక్షల రుణమాఫీ తక్షణమే షరతులు లేకుండా మాఫీ చేయాలని అంబేద్కర్ కూడలిలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు హాజరై ధర్నా చేపట్టారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటుక సోమయ్య, కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, లావుడ్య హరికిషన్ నాయక్, మాదాసు రవి, బాధావత్ రవి, తాటిపల్లి శివకుమార్, దాసరి శ్రీను, గాదె భద్రయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, తోట సాంబయ్య, భిక్షపతి, శ్రీనివాస్, దేవేందర్, యాకయ్య, శ్రీనాథ్ సంపత్, సురేష్, కుమారస్వామి, వాగ్య, లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ పై పలు ఆంక్షలు విధించడంతోపాటు తెలంగాణ తల్లి విగ్రహంపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ పిలుపుతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ సదర్‌లాల్, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మేకల కుమారస్వామి, భూషబోయిన రాజు, మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్ కుమార్, తక్కళ్లపల్లి బాబురావు, గుగులోతు సుమన్, భాష బోయిన ఐలయ్య, కందిక నరేష్, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, బిసి సెల్ అధ్యక్షులు కోరే సుధాకర్ మైనార్టీ అధ్యక్షులు ఎండి హజార్, మచ్చిక అశోక్‌షేక్ యాకూబ్‌పాషా బందారపు శ్రీనివాస్ ముచ్చ యాదగిరిరావు, బోడ దేవేందర్, పైండ్ల యాదగిరి వల్లెపు శ్రీనివాస్, గుగులోతు బాలు నాయక్, చెన్నూరు సత్యం, విజయ డైరీ పాల కేంద్రం చైర్మన్ పరుచూరి నరేంద్ర, వేములపల్లి పూర్ణచందర్రావు, కర్ర కృష్ణారెడ్డి, భూక్య వెంకన్న, నేలమరి నాగరాజు అల్లావుద్దీన్, పట్టాపురం రాజకుమార్, భూస అశోక్, నాగుల్ మీరా, గుడిపూడి నాగేశ్వరరావు, సిద్ధి సత్యనారాయణ, గులాం మహమ్మద్, సుధగాని మురళి, పోతురాజు కర్నాకర్, కర్రె రమేష్, పసునూరి నరసయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, భాషబోయిన చంద్రయ్య, నారగాని వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, దుగ్యాల రాజేశ్వరరావు, అన్నబోయిన శ్రీను, బైరి యాకయ్య, నాదెండ్ల సురేష్, వేములపల్లి ప్రవీణ్, దేశగాని సతీష్, బానోత్ భిక్షపతి, అన్వర్ పాష, చీమల సత్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు

రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలి

ధర్నా కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని మాజీ జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపుమేరకు ఆమె ములుగు జిల్లా కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి బైఠాయించి రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించి అక్కడినుండి జాతీయ రహదారి పై ర్యాలీగా వెళ్లి ములుగు జిల్లా కలెక్టర్‌కు రైతు రుణమాఫీ విషయమై మెమోరాండం సమర్పించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 లోగా పూర్తి చేస్తానని చేతకాని హామీ ఇచ్చి గద్దె నెక్కారని ఆమె ఆరోపించారు. ఇప్పటివరకు కనీసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులలో 45 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పూర్తి రుణమాఫీ చేస్తే అది రైతులకు అందరికీ చేసినట్టు అవుతుందా అని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 లక్షల మంది రైతులలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, కంద కట్ల సారయ్య, భూక్య జంపయ్య, పోరిక విజయరాంనాయక్, దాసరి రమేష్, ఆరేందుల కుమార్, మాచర్ల ప్రభాకర్, జనారపు శ్రీను, గడ్డమీద భాస్కర్, గండి కుమార్, ఆకు తోట చంద్రమౌళి, ముడతనపెల్లి మోహన్, ఆదిరెడ్డి, కవ్వంపెల్లి బాబు, రాజా హుస్సేన్, అమర్ సింగ్, మోర రాజన్న, అంకుస్, అంకూస్, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, క్రియాశీల కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట:



ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్ర ంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి తహసిల్దార్ సృజన్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నరసింహనాయక్ మాట్లాడుతూ రాష్ట్రం లో 40 శాతం మాత్రమే రుణ మాఫీ అయిందని, మిగతా 60 శాతం మంది రైతులకు వెంటనే రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షలు పైబడిన వారందరి ఖాతాల్లో రెండు లక్షలు జమ చేయాలన్నారు. స్థానిక తాసిల్దార్ సృజన్ కుమార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మధుసూదన్‌రెడ్డి, ఏ హనుమంతరావు, మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, ఎస్.రవీందర్‌రావు, భూక్య దేవా, లావుడ్యా రామ్ చందర్, వెలిశాల స్వరూప, బూరేటి మధు, కొండి రమేష్, డాక్టర్ హేమాద్రి, కె.కృష్ణ, దూడపాక రవీందర్, బత్తుల రాణి, బక్రుద్దీన్, రాజాలు, బొల్లం ప్రసాద్, గజ్జి ఎలందర్, ఎం.ఎంకన్న, గోదా కనకయ్య కృష్ణారెడ్డి, ఎస్.పూర్ణచందర్‌రావు, చుక్క గట్టయ్య, నరేందర్, లావుడియా వాగా, అక్కినపల్లి రమేష్, గట్టు ధరనయ్య, ఎల్. చందులాల్, జె.కొమురయ్య, ఆడియం మల్లేష్ నాయక్, టి.హరి సింగ్, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు:



ఎటువంటి షరతులు లేకుండా అందరికి రుణమాఫీ చేయాలనీ, పహాణి ల ద్వారా తీసుకున్న రుణాలు తక్షణమే మాఫీ చేయాలని గురువారం అఖిల పక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో రైతులు ధర్నా చేశారు. ధర్నా కు ముందు అంబేద్కర్‌కు పూల మాల వేశారు. ఈసందర్భంగా రైతు సంఘాల నాయకులు అప్పాజీ ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా అలాగే పహాణి ల ద్వారా ఋణం తీసుకున్న రైతులందరికి తక్షణమే రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాగే రాజు, ఆవుల లక్ష్మినారాయణ, గైకాడి సంపత్ రావు, బిక్కినేని సుదర్శన్‌రావు, గైకాడి తిరుపతయ్య జాజ నరసింహులు, గైకాడి రవికుమార్, ఆవుల ఐలయ్య, జాడి సమ్మయ్య, జాడి కళ్యాణ్, గట్టు రవి, తిరుపతి, శ్రీనివాస్, సల్లూరి గణేష్, గైకాడి కోటేశ్వరరావు, మోడెం సాంబయ్య తో పాటు 30 మంది రైతు లు పాల్గొన్నారు.

తాడ్వాయి:



ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దండగుల మల్లయ్య ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అర్హులైన రైతులకు రుణమాఫీ కాకపోవడంతో ధర్నా రాస్తారోకో చేపట్టామని ఇప్పటికైనా అర్హులైన వారందరికీ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సాయం శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ మండల అధ్యక్షుడు,పెరక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, మాజీ ఎంపీపీ కొండూరు శ్రీదేవి- నరేష్ మండల కోఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ (వహీద్), మండల నాయకులు గండు భిక్షపతి, సింగిల్ విండో డైరెక్టర్ పాలకుర్తి రజిత- రవీందర్, మాజీ సర్పంచ్‌లు గడ్డం అరుణ, చిడం బాబురావు, వట్టం సావిత్రి- బాలరాజు, మాజీ ఎంపీపీ పాయం నర్సింగరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు యాలం విక్రమ్, కొర్నాబెల్లి శేషగిరిరావు, గజ్జల మహేష్ నాయకులు అంబాల సాగర్, నూతి రామారావు, దుర్గం నవీన్, జాడి సాంబయ్య, గోగు భద్రయ్య, దుర్గం నరసయ్య సోషల్ మీడియా నాయకులు తుమ్మల రాజేందర్, యాకూబ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి మార్చుకోవాలని బీఆర్ఎస్ ధర్నా

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



తెలంగాణ తల్లి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి తన బుద్ధి మార్చుకోవాలంటూ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ప్రధాన రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాల వేసి మాట్లాడారు.తల్లి నీపట్ల ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను మన్నించి, క్షమించి, ఎనుముల రేవంత్‌రెడ్డికి తెలంగాణ సద్‌బుద్ధి ప్రసాదించాలని తల్లిని వేడుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఏట వేణుగోపాల్‌కు రూ.2లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, సప్పిడి రాంనర్సయ్య, తూరం పద్మ, ఈసం రామ్మూర్తి, మాదరి రామయ్య దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, బట్టు రమేష్, వావిలాల రాంబాబు, చిన్ని, జాడి బోజారావు, కాళ్ల రామకష్ణ, గండెపల్లి నర్సయ్య వావిలాల ముత్తయ్య, దొడ్డ కష్ణ, చిప్ప నాగరాజు, శేఖర్, వేణుగోపాల్, ఆనంద్, లక్ష్మణ్, లాలు, భాస్కర్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్లలో సమస్యలను పరిష్కరించాలి

- ఎన్‌పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సబ్‌స్టేషన్‌లలో తరచుగా ఏర్పడుతున్న సమస్యలను ప్రొటెక్షన్ టీం సభ్యులు తనిఖీ చేసి వెంటనే పరిష్కరించాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సీఎండీ డైరెక్టర్లు, నోడల్ ఆఫీసర్లు, అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజినల్ ఇంజనీర్లుమార్ట్, టెక్నికల్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లను తరచుగా ప్రొటెక్షన్ టీం తనిఖీలు చేపట్టి అందులోని సమస్యలను గుర్తించి వాటినిఎప్పటికపుడు పరిష్కరించాలన్నారు. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్‌కాకుండా డబుల్ ఎర్తింగ్‌ఉండాలని, అలాగే ఫెయిల్యూర్లుకాకుండా వీసీబీలను పెట్టాలన్నారు. సర్వీసులను డిజిటలైజేషన్ చేయాలని అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలని కోరారు. లోడ్ ఎక్కువ ఉన్నచోట కెపాసిటర్లను అమర్చాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లు తరచుగా ఫెయిల్ అవుతుంటే వాటికి గల కారణాలను విశ్లేషించుకుని మరల ఫెయిల్‌కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని వివరించారు. ఎస్పీఎం షెడ్లలో నాణ్యత ప్రమాణాలతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లు పెరగాలని కోరారు. ఎస్పీఎం షెడ్లలలో పని చేసే సిబ్బందికి మరింత నైపుణ్యం పెంచుకోవడానికి శిక్షణ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీఎం షెడ్లలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.మధుసూదన్, సిజిఎంలు కె.కిషన్, అశోక్, జీఎంలు అన్నపూర్ణ, డిఈలు ఉపేందర్, కె.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోసాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్ట్

నవతెలంగాణ-నయింనగర్



నకిలీ ఐడెంటిటీ కార్డులను చూపిస్తూ వివిధ కంపెనీలో పెట్టుబడి పేర్లతో మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. సుబేదారి ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిమిత్ కపాసి (అమితకుమార్‌షా), కలకత్తవాస్తవ్యులు, సుమన్‌కపాసి(కాసోజు జయ) హైదరాబాద్ వాస్తవ్యులు. వీరు సుబేదారి సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. నకిలీ ఐడెంటిటీ కార్డ్స్ , సిబిఐ ఐడి కార్డ్, బ్యాంక్ మేనేజర్ ఐడెంటిటీ కార్డ్స్, ప్రెస్‌కార్డులను చూపిస్తూ తమను పరిచయం చేసుకొని అమాయకులను బ్యాంకు రుణాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని, షేర్ మార్కెట్‌లో పెట్టుబడి అని, వివిధ కంపెనీల్లో పెట్టుబడి పేరుతో హైదరాబాద్, పూణే, విశాఖపట్నం, వరంగల్ తదితర నగరాల్లో చాలా మందిని మోసం చేశారని. సుబేదారి పోలీస్, వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం సాయి నగర్ కాలనీ లో అరెస్టు చేసామని తెలిపారు. వారి వద్ద నుండి నకిలీ సిబిఐ ఐడి కార్డు,ప్రెస్ కార్డు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఐడి కార్డు, నకిలీ ఆధార్ కార్డు, పాన్ కార్డు, నకిలీ బ్యాంక్ చెక్కులు స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.

మాడవీధుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



భద్రకాళి దేవాలయం మాడవీధుల నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాడవీధుల సత్వర నిర్మాణం కొరకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాల్సిందిగా అధికారులను కోరారు. భద్రకాళి ట్యాంకులో ఎక్కువ నీరు నిలువ ఉంచుటకు చెరువులోని మట్టిని పూడిక తీసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రకాళి చెరువును ఖాళీ చేయవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. ఖాళీ చేసే కార్యక్రమాన్ని నవంబర్‌లో ప్రారంభించి త్వరగాపూర్తి చేయాలన్నారు. నీటిపారుదలశాఖ, కుడా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డీసిల్టింగ్, నాలా పనుల కొరకు రూ. 158 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇరిగేషన్, కుడా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

28న జిల్లాలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-సుబేదారి

ఈనెల28న గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు వస్తున్న సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులకు కేటాయించిన విధులను జాగ్రత్తగా నిబద్ధతతో నిర్వహించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవలసిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్‌ఓ గణేష్, ఏసీపి సలీమా, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, డిటిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డాక్టర్ లలితదేవి, డివైఎస్ఓ అశోక్ డి సి రవీందర్ ఇవి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నయింనగర్



కలకత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రి ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, పబ్లిక్‌గార్డెన్ నుండి కాళోజీ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం కాళోజి సెంటర్ వద్ద జరిగిన సభలో వక్తలు ప్రసంగిస్తూ మహిళా ముఖ్య మంత్రి ఉన్న రాష్ట్రంలోనే పీజీ డాక్టర్‌పై అత్యాచారం జరగడం శోచనీయమన్నారు. విద్యాసంస్థల్లోనే కాకుండా పౌర సమాజం కూడా పిల్లలకు తల్లిదండ్రులు నైతిక విలువలు నిత్యంబోధించాల్సిన అవసరం ఉందనిన్నారు. మహిళలు పనిచేస్తున్న కార్యాలయాల్లో రక్షణ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రమాదేవి, రామబ్రహ్మం, డాక్టర్ మార్క శంకర్, నారాయణ, బూర బిక్షపతి, కోగిలా చంద్రమౌళి, చాగంటి కిషన్, కవిరాజ్ ఇందిర, రావుల రమేష్, శ్రీనివాస్, గోవిందరావు శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, వనిజాపాటిల్, ఎం.రాజ్‌కుమార్, జైసింఘ్ రాథోడ్, హరి పాల్గొన్నారు.

ప్రజలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మడికొండ సిఐ కిషన్, ఎస్సై రాజబాబు ఆధ్వర్యంలో గురువారం సిపి ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. మడికొండ పోలీస్ స్టేషన్‌పరిధిలోని కాలనీపెద్దలకు, నివాసులను అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉత్తర భారత్‌నుండి వచ్చిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తున్నట్లు ఇంటి యజమానులు ఇంటికి తాళంవేసి ఇతర ప్రాంతాలకు, ఊర్లకు వెళ్లినప్పుడు మీకు నమ్మకస్తులైన పక్కఇంటివారుగాని లేదా మడికొండ పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లవలసిందిగా కోరారు. ఎవరైనా కొత్తవ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే సమాచారం ఇవ్వాలని, దొంగత నాలు, సైబర్‌నేరాలు తదితర అంశాలపై ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు.

కేంద్ర సంఘం నేతలను కలిసిన టీఎన్జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా నేతలు నాంపల్లిలోని టీఎన్‌జీఓస్‌భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీ శ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్ జీ ఓస్ నేతలు మోయిజ్, లక్ష్మి ప్రసాద్, రాజేష్‌ఖన్నా, గౌతం, లక్ష్మణ్, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ...పిల్లలకు ప్రశ్నలు సంధించి ..

- పిల్లల విద్య, శిక్షణపై రికార్డ్ రాయకపోవడంతో అసహనం

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని దళిత కాలనీలోని ఏడవ అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను, పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పిల్లలు, తల్లుల కోసం వండుతున్న వంటకాలను పరిశీలించారు. ఫ్రీబుక్స్, చార్టులలో జరిపిన విద్యాశిక్షణపై పిల్లలకు ప్రశ్నలు సంధించారు. ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్రీ బుక్స్ పంపిణీ చేస్తున్నామని, పిల్లలకు నెలనెలా ఏమి చెప్పాలో టీచర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు శిక్షణ అందిస్తున్నారని, పిల్లలు ఎంత నేర్చుకున్నారో అనేది రికార్డులలో సరిగా రాయటం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటినుండి నెలనెలా ప్రోగ్రాం నమోదు చేస్తూ, తల్లులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు ఓ రాజమణి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలిత, సిడిపిఓ స్వాతి, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, సూపర్వైజర్లు సునీత రెడ్డి, మంజుల, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

'రుణమాఫీ పథకం' సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



రుణమాఫీ పథకంలో మాఫీ కాని రైతులు మండలాలు, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో దరఖాస్తులు సమర్పించిన రైతుల వివరాలను అప్‌లోడ్ చేసిన వాటిని త్వరగా పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్స్‌తో రుణమాఫీపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులు ఈహెల్ప్‌డెస్క్‌ల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతరాయం కొనసాగే ప్రక్రియని, దీనికి ఆఖరు తేదీ లేదన్నారు. నేటి నుంచి నాలుగు రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి హెల్ప్‌డెస్క్‌లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తారని తెలిపారు. మండలవ్యవసాయ అధికారులు షెడ్యూలు తయారు చేసుకొని దాని ప్రకారం ఏ గ్రామం వెళుతున్నారో ముందుగానే ఆ గ్రామంలోని రైతులకు తెలియజేసి వారిని ఒక ప్రదేశమునకు రప్పించి పరిష్కరించాలని సూచించారు. ముందుగానే అన్ని గ్రామాలకు సమాచారం పంపించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారులు బ్యాంకుల నుంచి రుణంమాఫీ అయినా వారిజాబితా తీసుకొని ఎవరైనా రెన్యువల్ కానీ రైతులు ఉంటే వారికి సమాచారం ఇచ్చిరెన్యువల్ అయ్యేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ అధికారులు మిగిలి ఉన్న ఖాతాలకు త్వరగా ఈ నెలాఖరులోగా రెన్యువల్స్ పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో 43 వేల881 మంది రైతులకు రుణమాఫీ అయ్యకా 21, 426 మందికి రెన్యువల్ అయినట్లు వారికి రూ.1741.12 కోట్లు జమ అయినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ ఫర్టిలైజర్ సరైన నిల్వలు ఉన్నాయా లేదో తెలుసుకొని ఎరువులవివరాలను తెలియజేయాలని,కావాల్సిన ఎరువులకు ఇండెంట్ పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, బ్యాంక్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ







నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ విమర్శించారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద రైతుల తో కలిసి ఆందోళన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి.. మీకు రైతుల ఆందోళన లు కనపడత లేవా ? కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యే లు కళ్లకు గంతలు కట్టుకున్నారా ? ఇదేనా రుణమాఫీ మీద మీ చిత్తశుద్ధి ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోసగిస్తారా ? అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నిప్పులు చేరిగారు. రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగంమందికి కూడా రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, యేల్తూరిస్వామి, తంగెడ మహేందర్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, నాయకులు కడారిరాజు, గొల్లె మహేందర్, గోడిశాల వినయ్‌గౌడ్, మహిపాల్ రెడ్డి, విక్రమ్‌గౌడ్, మదార్, సాతూరి శంకర్, చిట్టి గౌడ్, హింగేభాస్కర్, గుండా ప్రతాపరెడ్డి మదన్మోహన్‌రావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతు రుణ మాఫీ, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై బీఆర్ఎస్ రణం, ధర్నా కార్యక్రమాన్ని ఎస్‌బీఐ ముందు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ చాడ సరిత మాట్లాడుతూ మండలంలో చాలామంది రైతులు రుణమాఫీకాక ఇబ్బంది పడుతున్నారని ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి నాయకులు మరిజె నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్, మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, సంధ్య-భూపతి రాజు, ఎండీ జానీ, గోవింద సురేష్, సంపత్, మెరుగు ప్రభాకర్‌రెడ్డి, భట్టు ప్రభాకర్, ఫారుక్, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

శాయంపేట : రైతులకు రూ.40 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి కేవలం రూ. 17వేలకోట్ల రుణమాఫీ చేసి పూర్తిస్థాయిలో చేశామని చేతులు దులుపుకోవడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ఫ్లకార్డులతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, మారపల్లి నందం, కొమ్ముల శివ, అశోక్, దేవయ్య, చంద్రమౌళి, మోహన్, సదయ్య, కృష్ణయ్య శ్రావణ్, రమేష్, అశోక్, కరణ్ బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు అమ్మపేరుపై మొక్కనాటి సంరక్షించాలి







నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో మొత్తం 810 మొక్కలను 700 మంది విద్యార్థులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు నాటారు. ఇందులో భాగంగా ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో, సంరక్షించడం లో భాగస్వాములు కావాలని కోరారు. నేడుఅమ్మ పే రుమీద నాటినమొక్కలను ఖచ్చితంగా బతికించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, టిఏలు శ్రీధర్, సురేష్, సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : మండలంలో అమ్మపేరు మీద ఒక మొక్కను నాటుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలలోని ఊరుగొండ, దామెర, లాదెళ్ల ,పసరుగొండ, సీతారాంపురం, సింగరాజుపల్లి ,ఒగ్గులాపూర్ తదితర గ్రామాల్లో ఈజీఎస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాలు గ్రామ ప్రజలు కలిసి మొక్కలను నాటారు. వెంకటాపూర్లో స్మశాన వాటికలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి రాజు, ఈజీఎస్ సీనియర్ మేట్ గోల్కొండ రాజు, కరోబార్ రాజు వెంకటాపూర్ గ్రామ ప్రజలు గోల్కొండ శ్రీనాథ్, పండుగ శీను , శకుంతల, ఏపీ ఓ శారద, ఏపీ ఎం ఝాన్సీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి తదితరులు మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

శాయంపేట : మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతోందని పంచాయతీ కార్యదర్శి రాజమల్లయ్య అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామస్తులతో కలిసి గ్రామం లోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఇంటిలో ఆరు మొక్కలు చొప్పున నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో విడత ఫీవర్ సర్వే చేపట్టాలి : కలెక్టర్

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సబ్ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-శాయంపేట





ఇటీవల వర్షాలు కురిసి తగ్గుముఖం పట్టాయని రెండో విడత ఫీవర్ సర్వే చేపట్టాలని వైద్య సిబ్బందిని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. మండల కేంద్రంలోని సబ్‌సెంటర్‌ను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్‌లను, మలేరియా, డెంగ్యూ కిట్లను, మెడిసిన్ ను పరిశీలించారు. రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మందుల కోసం ఇండెంట్ ఎలా పెడతారని ప్రశ్నించారు. గర్భిణీలు, బాలింతల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. సబ్‌సెంటర్ గదికి ఇంటియజమానితో మాట్లాడి ప్లాస్టరింగ్ చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం దళిత కాలనీలోని 7వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగి తెలుసుకుని పౌష్టికాహారం, పిల్లల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. పిల్లల ఎత్తు,బరువు కొలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నాయని, జ్వరం వచ్చి రెండు మూడు రోజులకు తగ్గకపోయినా సబ్‌సెంటర్, పిహెచ్‌సిలో మలేరియా, డెంగ్యూ కిట్స్ తో పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు విద్యను అందించడానికి ఇటీవల ప్రీస్కూల్ బుక్స్ పంపిణీ చేశామని, కొత్త బుక్స్‌పై నెలనెల బోధించడానికి టీచర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కోడిగుడ్లు, ఆహారం సరఫరాచేసే ట్రాన్స్‌పోర్టర్ నిర్లక్ష్యంతో గుడ్లు సరియైన సమయానికి అందడం లేదని, అతనికి నోటీసులు జారీచేసి సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని డిడబ్ల్యూఓను ఆదేశించారు. శాయంపేట మండలానికి 108 కేటాయింపు పై కలెక్టర్‌ను ప్రశ్నించగా కమిషనర్ కు లెటర్ రాసామని, అతిత్వరలో ఈఎంఆర్ఎస్ ఇన్పుట్‌చేసి 108 కేటాయిస్తారన్నారు. ఆమెవెంట డిడబ్ల్యూఓ రాజమణి, డిఎంహెచ్ఓ డాక్టర్ లలిత,సిడిపిఓ స్వాతి, సూపర్‌వైజర్లు సునీతరెడ్డి, మంజుల, డాక్టర్ సాయికృష్ణ, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్‌కుమార్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వ్యాయామ విద్యకు ప్రత్యేక గుర్తింపు

- కేయూ రిజిస్ట్రార్ పీ.మల్లారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సాధారణ విద్య తో పాటు వ్యాయమ విద్య కుడా అవసరమే అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య అధ్యక్షతన నేటి ఉదయం సెనెట్ హాల్‌లో విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల వ్యాయమ అధ్యాపకుల తో నిర్వహించిన 'ఫిజికల్ డైరెక్టర్ మీట్ 2024'లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయం లో స్పోర్ట్స్ బోర్డు కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.అన్ని కోర్సుల సమ్మేళనమే వ్యాయమ విద్య అన్నారు, స్పోర్ట్స్ క్యాలండర్, టోర్నమెంట్ లకు హాజరగు క్రీడాకారులు, రాబోవు టోర్నమెంట్ లు, విజేతలకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు యూనివర్సిటీ వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలనీ కోరారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, స్పోర్ట్స్ బోర్డు చైర్మన్ ఆచార్య బి.సురేష్ లాల్ మాట్లాడుతూ స్పోర్ట్స్ క్యాలండర్ కు అనుగుణంగా క్రీడలు నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య , కిట్స్ వ్యాయమ ఆచార్యులు డాక్టర్ రమేష్ రెడ్డి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య, డాక్టర్ సోమన్న, డాక్టర్ సావిత్రి, డాక్టర్ భాస్కర్, ఎస్ కుమార్ స్వామి, రామకష్ణ, వివిధ జిల్లాల నుంచి ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయురాలు చల్లా దేవికి డాక్టరేట్

నవతెలంగాణ-నయింనగర్



కాజీపేటలో మైనార్టీ గురుకుల పాఠశాల (బాలుర-1) తెలుగు ఉపాధ్యాయురాలు చల్లా దేవి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ పట్టా అందుకున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకి చెందిన కవి పెద్దింటి అశోక్‌కుమార్ సాహిత్యంపైన పరిశోధన చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో సహాయక ఆచార్యులుగా పని చేస్తున్ననారి శెట్టి వెంకట కృష్ణారావు పర్యవేక్షణలో ఆమె పెద్దింటి అశోక్‌కుమార్ కథ సాహిత్యం 'పరిశీలన' అనే అంశం పైన పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. పాఠశాల యాజమాన్యం ఆర్ఎల్‌సి ప్రిన్సిపాల్, సహఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

పింగిలి కళాశాల, టార్చ్‌ల మధ్య ఒప్పందం

నవతెలంగాణ-నయింనగర్



పింగళి ప్రభుత్వ మహిళ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి, హనుమకొండ, టీమ్ ఆఫ్ రీసెర్చ్ కల్చర్ అండ్ హెరిటేజ్ (టార్చ్) తెలంగాణల మధ్య ఎంఓయు పరస్పర అవగాహన ఒప్పందం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ టార్చ్‌సంస్థ పక్షాన ప్రతినిధులు తెలంగాణలో బయటపడుతున్న నూతన చరిత్ర అంశాలను సంబంధించిన విషయాలను కళాశాల విద్యార్థులకు లెక్చర్స్ రూపంలో, డాక్యుమెంటరీ రూపంలో అవగాహన కల్పించడం, డిగ్రీ, పీజీ కోర్సుల్లో నూతన అంశాలను చేర్చి తదనగుణంగా విద్యార్థులకు చరిత్ర పట్ల నూతన పరిశోధనలకు ప్రోత్సహించడం, మరుగున పడుతున్న ప్రాచీనకాలం నాటి చరిత్రను కట్టడాలను గుర్తించి వాటిని సమాజానికి తెలియజేయాలనే అంశాలపై ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టార్చ్ ప్రతినిధులు అరవింద్ ఆర్య, రఘువీర్ తుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని,డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవు

నవతెలంగాణ-ఆత్మకూరు



విద్యార్థులు నిత్యం పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవని మండల విద్యాధికారి డాక్టర్ స్పందన తెలిపారు. మండలంలోని నీరుకుళ్ళ, చౌళ్ళపల్లి, అక్కంపేట గ్రామాల్లోని గురువారం పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులను కంటి వైద్య నిపుణులు గోపాల్ రెడ్డి, జనరల్ వైద్య నిపుణులు, డాక్టర్ రవీంద్ర , డాక్టర్ సంధ్యలు 66 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా 20 మందికి కంటి కంటి జబ్బు ఉన్నట్లు గుర్తించారు. మరోక 21 మందికి రక్త రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ కే కే జునేది, ఏపీఎంఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంపత్, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : విద్యార్థులు పరిశుభ్రత తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ కే.గీతరాణి తెలిపారు.గురువారం మండల పరిషత్ యూపీఎస్ జగన్నాథ్ పూర్ పాఠశాలలో, సీజనల్ హెల్త్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం రావులకార్ (ఆర్కే.)వెంకటేష్, డాక్టర్ కే.గీతారాణి మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు సూపర్వైజర్ కే.సంపత్‌రెడ్డి, ఏఎన్ఎం, ఆశా వర్కర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి పీఎస్ హెచ్ఎం అచ్చ సుదర్శన్ సిపిఆర్‌పై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు ప్రత్యక్షంగా నేర్చుకున్నటువంటి విషయాలను జీవితకాలం గుర్తుపెట్టుకొని సందర్భం వచ్చినప్పుడు ఉపయోగ పడుతుందనే ఉద్దేశంతో హెచ్ఎం సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన కలిగించారు.

ఎమ్మెల్యే నాయినికి రంజిత్‌రెడ్డి పెళ్లి రోజు శుభాకాంక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని నీలిమ-రాజేందర్‌రెడ్డిలకు జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి గురువారం పూలబొకే అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అత్యుత్తమ కళతో ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అత్యుత్తమ కళతో ఫొటోగ్రఫీలో మరింత ఎత్తుకు ఎదగాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా అన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్రఫి పోటీల్లో కొమురవెల్లి మల్లన్న జాతరలో పసుపు జాతర' అనే అంశంపై పిల్లి అనిల్‌కుమార్ తీసిన ఫోటో మొదటి స్థానంలో నిలిచి ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా అవార్డు అందుకున్న సందర్భంగా అనిల్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

3

నవతెలంగాణ

జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం ఆగస్టు 23, 2024 | www.navatelangana.com

'బాలికల హాస్టల్'ను జిల్లా కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-గణపురం

మండల పరిధి గాంధీనగర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. విద్యార్థులు చినంతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణ బాగుందని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. 5 నుండి 9వ తరగతి వరకు ఇక్కడ మొత్తం 381మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. మరమ్మత్తులు నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ లాబ్, అదనపు తరగతి గదులు తదితర. సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని తెలిపారు. విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వంటలు ఎలా ఉన్నాయంటూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతిగృహ సందర్శన రిజిస్టర్‌లో సంతకం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేష్ తహసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను తనిఖీ చేసిన డీఐఈఓ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రంమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి భూక్య వెంకన్న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ సంబంధిత రికార్డులు పరిశీలించారు. తరగతుల నిర్వహణ, ఎంసెట్ క్లాసుల నిర్వహణ కళాశాలకు హాజరుకాని విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. మొదటిసారిగా వచ్చిన నోడల్ అధికారిని అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయదేవి అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, రవీందర్, స్వరూప రాణి, నరేష్, భరత్ రెడ్డి, జయపాల్, రవి, కళాశాల సిబ్బంది రవి, షబ్బీర్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి : ఎంపీడీఓ భాస్కర్

నవతెలంగాణ-గణపురం

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని గాంధీనగర్ గణపురం గ్రామాలలో అమ్మ పేరు మీద ఒక్కొక్కరు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 'నాటుదాం చెట్టు అమ్మ పేరు మీద' అనే నినాదంతో మొక్కలు నాటుతున్నట్టు చెప్పారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజు, టీఏలు శ్రావణ్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులు విజేందర్, రాకేష్, షఫీ, నవీన్, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు శారద, సుజాత, శ్రీదేవి, రామకృష్ణ, శంకర్, సారంగం, నరసయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు కీలకం : ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం

నేరాల నియంత్రణ, కేసులు చేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. గురువారం మండలంలోని మైలారం గ్రామంలో గ్రామ పెద్దల, వ్యాపార వర్తకులు, కాంట్రాక్టర్స్ ఆర్ఎంపీ వైద్యులు యువత తో సమావేశం నిర్వహించారు. గ్రామంలో వీధివిధి కి సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని; గంజాయి అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100, షీ టీంకు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు తప్పనిసరిగా సహకరించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లుగా వైద్యాధికారి రాజు తెలిపారు. గురువారం ఎడ్లపల్లి మోడల్ పాఠశాలలో 132 ఒపి,జ్వరంతో బాధపడుతున్న ఒక్కరిని పరీక్షించినట్లుగా తెలిపారు. కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలలో 38మంది ఒపి, ఇద్దరు అమ్మాయిలు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రత్యూష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటిన జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధి పల్లె ప్రకృతి వనం ఆవరణలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి గురువారం "నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధి ఆది ముక్తేశ్వర స్వామి టెంపుల్ సమీపంలోని కమ్యూనిటీ ప్లాంటేషన్ స్థలంలో మొక్కలు నాటారు. వారి వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, కాళేశ్వరం, మహాదేవపూర్ గ్రామపంచాయతీల కార్యదర్శులు, సత్యనారాయణ, కల్పన ఫీల్డ్ అసిస్టెంట్లు సతీష్, ప్రవళిక , మహాదేవపూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై డీఎంను కలిసిన రా-రైస్ మిల్లర్స్ అసోసియేషన్

ఇన్‌చార్జి జిల్లా అధ్యక్షుడు తిరుపతిగౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా సివిల్ సప్లై డీఎంగా బాధ్యతలు స్వీకరించిన పెరుమాండ్ల రాములు, డీసీఎస్ఓ కె శ్రీనాథ్‌ను రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతిగౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. భూపాలపల్లి జిల్లాలో పనిచేసి బదిలీ పై వెళుతున్న డీఎం రాఘవేంద్ర, డీసీఎస్ఓ నాగేశ్వరరావును సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కోశాధికారి అల్లూరి రవీందర్ రెడ్డి, యామిని సంతోష్, పిట్ట బిక్షపతి రెడ్డి, కాశిడి రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లారెడ్డి రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం సరికాదు

- రైతులు ఆందోళన చెందొద్దు... రుణమాఫీ చేస్తాం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు చేస్తుందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురు వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో పట్టణ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేత లు తప్పుడు ప్రచారం తగదని, రైతులెవరూ ఆందోళన చెం దాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులకు తప్పకుం



డా రుణమాఫీ చేస్తామని చెప్పారు. పదేళ్లలో ఏనాడూ రైతు ల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలను కోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేనివారు అధికారం కోల్పోయిన తర్వాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు గుండు సున్నా వేశారని, ఇప్పుడు రాబో యే స్థానిక సంస్థల ఎన్నికలల్లో డబుల్ సున్నాలు వేస్తారని ఎద్దేవా చేశారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టు బడి మొత్తం మూడు విడతలతో ప్రభుత్వం రుణమాఫీ చే సిందని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకుని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ కూడా రుణమాఫీ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, చల్లూరి సమ్మయ్య, అంబాల శ్రీనివాస్, కేతరాజు సాంబమూర్తి, పెరుమాండ్ల తిరుపతి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్, కుర్మిళ రజిత శ్రీనివాస్, యూత్ నాయకులు రంజిత్, రజనీకాంత్‌తో పాటు కార్యకర్తలు ఉన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికల ముందు ఆచరణకు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే గండరా వెంకటరమణారెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ రణం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తామని చెప్పి కనీసం 40శాతం రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రతి రైతుకు అందజేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకర్లు సైతం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారికి రుణమాఫీ విషయంలో స్పష్టమైన ఆదేశాలను జారీ చేయాలన్నారు. రైతుబంధు నిధులను సైతం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రైతులతో కలిసి భారీ ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. పీఏసీఎస్ చైర్మన్ కుమ్మం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు తవుటమ్ నవీన్ నాయకులు అల్లం రవీందర్, బైరం భద్రయ్య కర్రే అశోక్ రెడ్డి, మడికొండ రవీంద్రరావు, మాసు రమేష్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.









షరతుల్లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి

భూపాలపల్లి టౌన్ : ఏ షరతులు లేకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం తక్షణమే రైతులకు రుణమాఫీ చేయాలని జయశంకర్ భూపాలపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ రైతు రుణ మాఫీపై రైతుల పక్షాన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులందరికీ తక్షణమే రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ ఆధార్ లింక్ కాలేదని,ఆధార్,ఫోన్ లింక్ కాలేదని కల్లబొల్లి కబుర్లు చెప్పుకుంటూ దాటేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగస్తులకు, రేషన్ కార్డు లేనివారికి, ఐటీ కట్టే వారికి రైతు రుణ మాఫీ లేదని షరతులు వర్తిస్తాయ అంటున్న కాంగ్రెస్ నాయకులు, కానీ వారి ఎంఎల్ఏ, ఎంపీలకు మాత్రం మాఫీ చేస్తారా అని ప్రశ్నించారు. అసలైన రైతులకు షరతుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే పోరాటం చేస్తామని చెప్పారు. బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ వర్తింపజేయాలి

రేగొండ : అర్హులైన రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ వర్తింపజేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని భూపాలపల్లి, పరకాల ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు రైతు రుణమాఫీని ఎండగాడుతూ నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని నాయకులతో రోడ్డుపై బఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు పక్కాగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చాక ఇప్పుడు మాట మార్చడం సబబు కాదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 నుండి 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, మిగిలిన వారదందరికి రుణమాఫీ చేయాలన్నారు. లేదంటే ధర్నా, రాస్తారోకోలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాంబారి సాయికుమార్, మండల అధ్యక్షులు అంకం రాజేందర్, నాయకులు హమీద్, చంద్రారెడ్డి, రాజేశ్వర రావు, శ్రీనివాస్, కర్ణాకర్ రెడ్డి, పాపిరెడ్డి, వెంకన్న రహీం, రియాజ్, ప్రశాంత్, తిరుపతిరావు, సమ్మయ్య నరేష్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు,రైతుల అధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానాలని ఎండగట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణాలు మాఫీ చేయకుంటే పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహరావు, సొసైటీ మాజీ చైర్మన్ పొరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానస శ్రీనివాస్, రామంచ భద్రయ్య,పెంచాల రవీందర్, కట్ల ప్రశాంతి శంకరయ్య, గంధం ఓదాకర్, నాయకులు బైరగని కుమారస్వామి, జనయ్య, దాసరి రవి, రాందాస్ రాజు, పల్లెబోయిన సదయ్య, కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, ఈర్ల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



నిందితులను ఉరితీయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కోలకత్తా ట్రెయినీ డాక్టర్ మౌమిత హత్యాచార ఘటనలో నిందితులను అరెస్టు చేసి ఉరితీయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం, పశ్చిమబెంగాల్ లో టీఎమ్ సి ప్రభుత్వం విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు. గోమాస నరేష్, జిల్లా కమిటీ సభ్యుల స్వామి, ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గణేష్ కాలేజీ కమిటీ సభ్యులు సాయి, తరుణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-మహాదేవపూర్

డాక్టర్ మౌమిత హత్యాచార ఘటనపై డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనం ఆవరణలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ... నేటి సమాజంలో జరిగే అనేక దుర్ఘటనలకు గురి కాకుండా ముందస్తుగా జాగ్రత్తలను పాటించాలని అన్నారు. అనంతరం డిటిఎఫ్ జిల్లా కన్వీనర్ మహాదేవపూర్ ఉమ్మడి మండల మండల జోనల్ బాధ్యులు బొమ్మన తిరుపతిరెడ్డి మాట్లాడారు. బాలికల స్వీయ రక్షణ కోసం వివిధ రకాల దారుఢ్య శిక్షణలు ఇప్పించాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. మహాదేవపూర్ మండలఅధ్యక్షులు మడక మధు మాట్లాడుతూ.. మెడికో హత్య ఉదంతం మనోవేదనను గురిచేసిందని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఉపాధ్యాయులు సుమారు 50 మంది పాల్గొన్నారు.



జీఎం గుండా మోహన్‌రెడ్డికి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో గురువారం జీఎం(సిపిసి) గుండా మోహన్‌రెడ్డిని జీఎం హబీబ్ హుస్సేన్, కార్యాలయ అధికారులతో కలిసి త్వరలో పదవీ విరమణ సందర్భంగా ఆత్మీ య సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీఎం హుస్సేన్ మాట్లాడుతూ మోహన్‌రెడ్డి సంస్థకు 41 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించారని కొని యాడారు. అనంతరం సన్మాన గ్రహీత మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనతో కంపెనీకి ఉన్న సంబంధాన్ని ఉద్యోగులతో ఉన్న సహచర్యాన్ని గుర్తుచే సుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం వెంకటరా మిరెడ్డి, ఎజిఎంఎస్ జ్యోతి, డీజీఎం(సివిల్) రవికుమార్, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, డీజీఎం (సర్వే) దయాకర్, డీజీఎం(ఫైనాన్స్) సిజె . సురేఖ, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎస్టేట్ మేనేజర్ సాగర్, క్వాలిటీ మేనేజర్ సంపత్ రెడ్డి, పర్చేస్ ఆఫీసర్ ప్రదీప్, డీవై పీఎం గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న వారం రోజుల్లో వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వన మహోత్సవంపై అటవీ, డిఆర్డీఏ, ఉద్యాన, వ్యవసాయ, పోలీస్, ఎక్సైజ్, సింగరేణి శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 26 లక్షల 130 మొక్కలు నాటాలని లక్ష్యం కేటాయించగా ఇప్పటి వరకు 21లక్షల721 మొక్కలు నాటారని, మిగిలిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటేందుకు పంపిణీ చేయాలని, మొక్కలు పంపిణీ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపాలిటికి 1.60 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం. కేటాయించగా ఇప్పటి వరకు 45840 మాత్రమే నాటారని ఎందుకు పూర్తి చేయలేక పోతున్నారని మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం మాస్ ప్లాంటింగ్ చేపట్టాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని ఆదేశించారు. డివైడర్లలో కోనో కార్పస్ మొక్కలు తొలగిస్తున్నామని, వాటి స్థానంలో మొక్కలు నాటాలని ఆదేశించారు. సింగరేణి, బిటిపిపి పారిశ్రామిక వాడల్లో మొక్కలు నాటి, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. సింగరేణి గనుల వద్దకు వెళ్ళే రహదారుల్లో ఇరువైపులా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. వారంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్క లెక్క పక్కాగా ఉండేందుకు జియా ట్యాగింగ్ చేయాలని, అటవీ పోర్టల్‌లో అప్ చేయాలని ఆదేశించారు. హరితనిధి ద్వారా చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటలేదని, నాటేందుకు ఇతర శాఖలకు మొక్కలు ఇవ్వడం లేదని, మున్సిపాలిటికి 50 వేల మొక్కలు ఇవ్వాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ చెరువులు, కాలువల్లో ఈత మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు



నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కల ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరు శుభకార్యాలకు గుర్తుగా ఒక మొక్కను నాటాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయ ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ వెంట అటవీ అధికారి వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ నరేష్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఉద్యాన అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డీఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, అదనపు డిఆర్డీవో వసుమతి, సిబ్బంది ఉన్నారు.

సీఐటీయూ సంతకాల సేకరణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కార్మిక సమస్యలపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలో కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య సారథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటికే-1 ఇంక్లైన్ గనిలో మొదటి షిఫ్ట్ , రెండవ షిఫ్ట్ లో కరపత్రాలు పంచుతూ కార్మికుల సంతకాలు చేపట్టారు. ఈ



సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం లాభాలను తెలియపరచి, అందులో 35 శాతం వాటాను కార్మికులకు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో 2011లో అగ్రిమెంట్ అయిన అలవెన్స్‌లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని సింగరేణిలో అమలు చేయకపోవడంతో ప్రతి సీనియర్ కార్మికుడు సంవత్సరం మొత్తంగా దాదాపు రూ.లక్ష పైగానే ఆదా యపన్ను చెల్లిస్తూ నష్టపోతున్నాంన్నారు. గెలిచిన కార్మిక సంఘం గుర్తింపు పత్రం తీసుకోకపోవడం, కార్మిక సమస్యలపై దృష్టి సారించకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించాలని లేదంటే అన్ని యూనియన్లను పిలిచి కార్మిక సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాస్, కె. ఏసుబాబు, టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం ఆగస్టు 23, 2024 www.navatelangana.com



ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ చేసిన మోసానికి బీఆర్ఎస్ రణం ధర్నా కార్యక్రమంలో చిల్పూర్ మండలంలో మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంక్ ఎదుట మండలకమిటీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామని సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. రైతు బాంధవుడు కేసిఆర్ దేశ చరిత్రలో నిలిచారని, రైతులకు ఏలాంటి కష్టం రాలేదని, కేవలం 8నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, మారపాక రవి, ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, రాకేష్ రెడ్డి, ఎన్నకూస రాంనర్సయ్య, తాటికొండ సురేష్, చల్లా చందర్ రెడ్డి, అక్కనపల్లి బాలరాజు, అక్కిరెడ్డి ఆగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహరెడ్డి, గుర్రం శ్రీను, శంకర్, యేసుబాబు , మాతంగి దేవయ్య, కనకం గణేష్, మారేపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ పింకీష్ కుమార్

నవతెలంగాణ-జనగామ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ జ్వరాలు ఉన్నచోట వైద్య పరీక్షలు చేయించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు.

గురువారం అదనపు కలెక్టర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మ కంచ లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వైద్యాధికారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందిని మందులను అందుబాటులో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రికార్డ్ లను సమర్థవంతంగా నిర్వహించాలని, ఔట్ పేషంట్ ల సంఖ్య నమోదును పెంచాలన్నారు. ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం మినిస్టేడియం సందర్శించి ఇండోర్ స్టేడియంలో ఖేలో ఇండియా నిర్వహణ కొరకు కల్పించనున్న సౌకర్యాలను జిల్లా యువజన క్రీడల అధికారి తో కలిసి పర్యవేక్షించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట రెడ్డి, వైద్యాధికారి, సిబ్బంది, యువజన క్రీడల శాఖ సిబ్బంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

యువత చెడు వ్యసనాలకు దూరం ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీష్మ శర్మ

నవతెలంగాణ-లింగాలగణపురం

తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎటు వెళ్తున్నారని వారి ప్రవర్తనను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని , గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి రిమాండ్ తరలించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీష్మ శర్మ పేర్కొన్నారు . గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు మత్తు పానీయాలకు పదార్థాలకు దూరంగా ఉండాలని తన బంగారు భవిష్యత్తును చిత్రవధ చేసుకోవద్దని సూచించారు యుక్త వయసులో విద్యాభ్యాసంతో పాటు క్రీడలపై దృష్టి సాధించి శరీర దత్వాన్ని పెంచుకుంటే పోలీస్ ఆర్మీ నావిలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు దురాలవాట్లకు బానిసై డబ్బు ఈజీగా సంపాదించాలని చెడు ఆలోచనతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. మండలంలోని వడిచర్ల గ్రామానికి చెందిన సాతెల్లి కార్తీక్ అనే యువకుడు గంజాయి ప్యాకెట్లు కలిగి ఉన్నాడని పక్క సమాచారంతో బుధవారం రాత్రి ఎస్ఐ శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది వారింటికి వెళ్తున్న క్రమంలో పోలీసులను గమనించిన కార్తీక్ బైక్ పై తప్పించుకునే ప్రయత్నం చేయగా పట్టుకొని విచారణ చేపట్టారు కార్తీక్ చిన్న నాటి స్నేహితుడు మండలం లోని నవాబుపేట గ్రామానికి చెందిన బోల్లంపల్లి మణికంఠ తో కలిసి గంజాయి తాగుడుకు అలువాటు అయ్యారు.

జనగామలో ఎంఎల్‌టి చదువు ఫెయిల్ అయి హైదరాబాదు వెళ్లి అక్కడ గంజాయి కి అలవాటు పడ్డారు. దూల్పేట్ లో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి తాగుకు బానిస అయ్యాడని ఇక్కడ గంజాయిని విక్రయిస్తూ ఉన్నాడని అతని వద్ద నుండి 75 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకున్న , అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రవణ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు..

బాధ్యతగా మొక్కలను నాటుదాం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కల్ని నాటాలని ఎంపీడీఓ మధుసూదన్ అన్నారు. నా ఒక చెట్టు - అమ్మపేరు మీద కార్య క్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో మొక్కల్ని నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో మొక్కల్ని నాటి బాధ్యతగా భావించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు.

ఈకార్యక్రమంలో ఏపీఓ ప్రేమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత ఎల్లగౌడ్, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌ను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని బండ్ల గూడెం గ్రామంలో స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్ ని ఎంపిడివో జలంధర్ రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు .విద్యార్థిని లతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. హాస్టల్ లో కల్పిస్తున్న మౌళిక వసతులు ,సౌకర్యాలు , వంట గదిని పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా వారికి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల ఆహార వివరాలు, హాజరు శాతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రఘురామకృష్ణ, పర్యవేక్షకులు సీతారాంనాయుడు, స్థానిక పంచాయతి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి

ఎంపీడీవో రాములు



నవతెలంగాణ-పాలకుర్తి

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో రాములు సూచించారు. నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా గురువారం పాలకుర్తిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. మొక్కలు ఎండిపోకుండా నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అంబాల మంజుల, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేసిండు

రూ 2 లక్షల రుణమాఫీ అందరికీ అందలే

మల్లన్నపై ఒట్టేసి దేవుని మోసం చేశాడు

రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర రైతంగానికి రూ. 2 లక్షల రుణం మాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశాడని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గురువారం జనగామ నియోజకవర్గ కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ పిలుపుమేరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బయటపడ్డదని, అసెంబ్లీ ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ అందరికీ చేస్తామని, రైతులు వెంటనే వెళ్లి రెండు లక్షల రుణం తెచ్చుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మాఫీ చేస్తామని చెప్పి నేడు మోసం చేశారన్నారు. జనం నమ్మేటట్టు లేరని సీఎం రేవంత్ రెడ్డి జనగామ కొచ్చి కొమరవెల్లి మల్లన్న మీద ఒట్టు పెట్టిండు అని చెప్పారు. అన్ని దేవుళ్ళ మీదఒట్టు పెట్టి పంద్రాగస్టులోపు రూ.2లక్షల మాఫీ చేస్తామన్నారన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే నేను రాజీనామా చేస్తానని ప్రకటించానని, రుణ మాఫీ చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలని అడిగినట్లు చెప్పారు. కానీ నీతికి ఏ గ్రామంలో 100శాతం రుణమాఫీ అయిందో చెప్పాలని



ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఖమ్మం సభలో పూర్తి రుణమాఫీ చేశానని ప్రకటించారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 49 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సిఉంది కానీ 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణ మాఫీ జరిగిందని ఒప్పుకున్నారన్నారు.

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రూ.7,000 కోట్ల రుణమాఫీ జరిగిందని బ్యాంకర్ల సమావేశంలో ప్రకటించినట్లు గుర్తు చేశారు. ప్రజలు ఎవరి మాట నమ్మాలో తెలియక ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భయపడే ప్రసక్తే లేదని, ఇది ఉద్యమాల గడ్డ, ఉద్యమాలు, పోరాటాలు మాకు కొత్త కాదన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేసేదాకా ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటాం, రైతులకు అండగా నిలుస్తాంఅని స్పష్టం చేశారు. కేసీఆర్ వ్యవసాయ స్థిరీకరణ చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. వరికి బోనస్ ఇస్తానని చెప్పి, ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా ప్రభుత్వం, పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు అన్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యేపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. కార్యకర్తలను ఎక్కడ ఇబ్బంది పెట్టినా, భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదు అని, పోలీస్ అధికారులు జాగ్రత్త అని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం మాటలు ప్రజలు ఇక నమ్మరన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కక్ష సాధింపు చర్యలను పక్కనపెట్టి అభివద్ధి వైపు దష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి.సిద్దిలింగం, బీఆర్ఎస్ నాయకులు, ప్రేమలతా రెడ్డి, బండ యాదగిరి రెడ్డి, మేకల కలింగరాజు, కిష్టయ్య, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన ఆహారం అందించాలి

జిల్లాలో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను

ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

రోగులకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యులకు సూచించారు. గురువారం నాడు, జిల్లాకేంద్రంలోని కోర్టు వద్ద గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, చంపక్ హిల్స్ వద్ద గల మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో సందర్శించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి, ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు, ల్యాబ్ టెస్టుల వివరాల రిజిస్టర్లును తనిఖీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో (16) డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని, డెంగ్యూ, వైరల్ ఫీవర్ కేసులకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసి, ఐసోలేషన్ లో ఉంచాలని, వైద్యులు, నర్సులు, సిబ్బంది మూడు షిఫ్టుల వారీగా పని చేయాలని, అలాగే ఈ కేసులను సులభంగా గుర్తించేందుకు గాను ఎమర్జెన్సీ నిమిత్తం కలర్ కోడ్ ను ఏర్పాటు చేయాలని, రోగులకు ప్రత్యేకమైన, నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలని, రోగులకు అందించే ఆహారం పట్ల నిర్లక్ష్యం తగదని, వారికి సరైన టెస్టులు, ట్రీట్మెంట్, మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆసుపత్రుల్లో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా చూసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అదే విధంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారితో మాట్లాడారు. వానాకాలం దష్ట్యా ఆరోగ్యం పట్ల ఎంతమాత్రం అశ్రద్ధ వహించరాదని, జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు కనిపిస్తే



వెంటనే ఆసుపత్రికి వెళ్లి సరైన రక్త పరీక్షలు చేయించుకోవాలని, అందుకు తగ్గట్లుగా చికిత్స తీసుకోవాలని సూచించారు. అలాగే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో ఎక్కడా కూడా నీరు నిల్వకుండా, చెత్తను ప్రతి రోజూ ప్రభుత్వ తడి, పొడి చెత్త వాహనాల్లో పారవేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రులు (వారాహి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎస్ఎస్కే హాస్పిటల్) లను సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది డీఆర్ఏ(డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ) ప్రకారం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ప్రతిరోజూ అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి అడ్డగోలుగా పైసలు వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రజలకు తెలిసే విధంగా ఆసుపత్రిలో అందించే వివిధ వైద్య సేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ (సీఈఏ) కింద టెస్టుల ఛార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. వైద్యులు ప్రతిరోజూ రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇంఛార్జి డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



29న గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన నిమిత్తం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జనగామ జిల్లా పర్యటనకు రానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫాగింగ్ చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం రూట్ మ్యాప్ తయారు చేయాలని, ఫ్లెక్సీ లు రూపొందించాలని, జిల్లా అభివద్ధి, సంక్షేమంపై నోట్స్ సమర్పించాలని, స్వయం సహాయక సంఘాలు, పెంబర్తి వారిచే హస్తకళలపై కలెక్టరేట్ లో స్టాల్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, భోజన వసతులు, తాగునీరు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ కు అంతరాయం కలగకుండా చూడాలని, ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని, అందుకు తగిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈవో సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనులను రంజింప చేస్తున్న జానపదాలు : డీపీఆర్వో

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమాజంలోని మూఢనమ్మకాలు, చేతబడులు తో పాటు గుడుంబా, గుట్కా వంటి మహమ్మారి వ్యసనాలు పారద్రోలేందుకు, ప్లాస్టిక్ వంటి పెనుభూతాలను సైతం తరిమికొట్టడంలో జానపద కళాకారులు చేస్తున్న కషి అభినందించదగినదని జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సమీకత జిల్లా అధికారుల భవన సముదాయంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్రకమిటీ ఆదేశానుసారం జిల్లా జానపద కళాకారుల సంఘం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని జానపద కళాకారులు డిపిఆర్ఓ శ్రీనివాసరావు చే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఆర్ఓ మాట్లాడుతూ జనులను రంజింప చేస్తున్న జానపదాలు సమాజం ఉన్నంతకాలం జీవించే ఉంటాయని, జానపదం -మా ప్రాణపదం అన్నారు. జానపద సాంస్కతిక కళలు, కళారూపాలు మానవ శ్రమనుండి పుట్టి పురుడు పోసుకొని మానవ వికాసానికి, శ్రమ నుండి సేద తీరడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. కళలను శ్రమజీవులే సష్టించుకున్నారని, ప్రకతిలో విహరిస్తూ పాటలు అల్లిన కష్ట జీవులు చెట్టునుండి పుట్టవరకు అన్నింటిని తన జానపదంలో శిల్పంగా తీర్చిదిద్దారని ఇదే సమయంలో అనేక ప్రాంతాలకు బతుకు తెరువుకోసం సంచరించిన సంచారజాతులు అనేక ప్రాంతాల సంస్కతులను సాంప్రదాయలను పాటలుగా అల్లి సమాజానికి జ్ఞానాన్ని అందించారని, ఈ సాంస్కతిక కళలనే వత్తిగా చేసుకొని ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాల ప్రచారంలో భాగస్వామ్యం అందిస్తూ జీవనంగా చేసుకొని బతుకుతున్నవారు అనేకమంది జానపద కళారూపాలను వారే సజీవంగా కాపాడుతున్నారన్నారు. అంతేకాకుండా సమాజంలో నడిచే జీవన విధానాన్ని



పూర్వీకుల చరిత్రను కులపురాణాలను చెబుతూ ఒక సూత్రబద్ధమైనజీవన విదానానికి అలవాటుపడే విదంగా వీరి కళలు తొడ్పడు తున్నాయని మానవుడి మనోవికాసానికి, వినోదానికి మంచినడవడికి జానపద కళారూపాలు ఆలంబనగా నిలిచాయని సినిమాలు టి. వి. లు లేని ఆరోజుల్లో కళాకారులకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారని అలసిపోయిన పల్లెప్రజలకు కళారూపాలు సేదతీర్చేవని గుర్తుచేస్తూ అలాగే ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషంగా ఉన్నది అని జిల్లా కమిటీకి కతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో ఉన్న ప్రతియొక్కరికి ప్రపంచ జానపద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, లక్ష్మీనారాయణ, సంపత్, అధ్యక్షులు ఊర సంపత్, జిల్లా నాయకులు కాసర్ల రమేష్, రఘునాథపల్లి మండలం అధ్యక్షులు మారపాక కుమారస్వామి. తదితరులు కళాకారులు , పాల్గొన్నారు.



రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం


నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. చౌరస్తా వద్ద ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో జరగబోతున్న ధర్నాకు పాల్గొనే ముందు బచ్చన్నపేట చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, సిద్దిరాంరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, బాల్ రెడ్డి, అజాం ,మధు ప్రసాద్, కొండి వెంకటరెడ్డి, శివకుమార్ గౌడ్, వేణు, గంధ మల్ల నరేందర్ పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని ఏఎల్ఎం టి అన్నా వజ్జుల నరసింహమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన ఎస్ ఎస్ ఆర్ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 ప్రీ రివిజన్ యాక్టివిటీస్ లో భాగంగా బిఎల్ఓ లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ జనవరి 1 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. బిఎల్వోలు ఇంటింటి నిర్వహించాలని అక్టోబర్ 18 వరకు ఫార్మాట్ వన్ నుండి ఎయిట్ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాను తయారుచేసి అక్టోబర్ 28, 29 వరకు జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అక్టోబర్ 29న ప్రకటిస్తారని అన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని అన్నారు. ఓటర్ల తుది జాబితాను 2025 జనవరి 1న ప్రచురణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వేణు, ఆర్ ఐ రాకేష్, బిఎల్ఓ ల సూపర్వైజర్ తో పాటు బిఎల్ఓ లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేసి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్

నవతెలంగాణ-లింగాల గణపురం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడని తక్షణమే తన ముఖ్యమంత్రి పదవి రాజీనామా చేసి ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ చేవెళ్ల సంపత్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు రైతుల రుణమాఫీ పై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ముందు ధర్నా నిరసన నిర్వహించారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ పై ఇలాంటి షరతులు లేకుండా అందరి రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని ఎలాంటి ఇబ్బందులు పడకుండా సీఎం కేసీఆర్ అహర్నిశలు రైతాంగం కోసం పాటుపడ్డాడన్నారు మోసపూరి వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రైతు సమస్యలు పరిష్కరించకుండా ప్రశ్నించిన రైతులపై కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని మండిపడ్డారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని



హితువ పలికారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలను ఏకదాటిపై తెచ్చి దశలవారీగా ఉద్యమాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీహరి మహేష్ విష్ణు రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్రెడ్డి , దుంబాల భాస్కర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు కేమిడి యాదగిరి మండల నాయకులు వీరయ్య గండి యాదగిరి భాగ్యలక్ష్మి రవి వెంకటేశం రాజు సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి జాన్మియా చంద్రమౌళి చంద్రయ్య పాల్గొన్నారు

'శ్రీ వేట వెంకటేశ్వరస్వామి దేవస్థానం నిధులపై దర్యాప్తు చేయాలి'

నవతెలంగాణ-గార్ల

శ్రీ వేట వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిధులపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టాలని బంజారా యువజన సేవ సంఘం మండల నాయకులు, అడ్వకేట్ భూక్య హరినాయక్ కోరారు. మర్రిగూడెంలోని వేట వేంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయంకు దాతలు సుమారు రూ. కోట్లు ఎండోమెంట్ ఎకౌంట్ లో వేస్తే వాటిని ఖర్చు చేయకుండా, ప్రయివేట్ వ్యక్తుల చేతుల మీదుగా ఖర్చులు చేస్తూ దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు రెగ్యులర్‌గా విధులకు హాజరు కాకపోవడంతో దర్శనానికి వచ్చే వారికి సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధ్వజస్తంభం నిర్వహణకు స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వడం లేదని, గిరిజన ఎమ్మెల్యే అయిందున వారి పట్ల చిన్న చూపు చూడడం బాధాకరమని అన్నారు. దేవాలయం పని విధానం, అధికారుల పని విధానంపై దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ విషయంపై స్థానిక దేవాలయం ఎండోమెంట్ అధికారిణి నందనం కవితను వివరణ కోరగా దాతలు ఇచ్చిన విరాళాలకు, ఎండోమెంట్ శాఖకు సంబంధం లేదని చెప్పారని అన్నారు. దాతలు ఇచ్చిన విరాళాలు ప్రయివేట్ వ్యక్తుల ద్వారా పనులు చేశారని చెప్పారు. ఈ సమావేశంలో బానోత్ మల్లిబాబు, భూక్య అశోక్, భద్రు, భూక్య రామ్ సింగ్, శ్రీను, శ్రీను, గోపి, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

డీసీఈబీ నిధులపై ఆడిట్ చేయాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

డీసీఈబీ నిధులపై ఆడిట్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్య దర్శి ఎస్ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికా రిని కలిసి విన్నవించి ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు పరీక్ష పత్రాల తయారు చేసి సరఫరా చేయడం కోసం డీసీఈబీ ఫీజులను వసూలు చేస్తున్నట్టు తెలిపారు. సుమారు రూ. 23 లక్షల నుంచి రూ.25 లక్షలు వసూలవుతున్నాయని తెలిపారు. ఈ ఫీజులను పారదర్శకత, జవాబుదారితనం పాటిస్తూ ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. కానీ, డీఈఓ చైర్మన్‌గా బాధ్యత వహిస్తున్న డీసీఈబి చేయడం లేదని, వెంటనే 2023- 24లో వ సూలు చేసిన డీసీఈబీ ఫీజలపై ఆడిట్ చేయించాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి ప్రోగ్రాంలో భాగంగా ఈ సంవత్సరం నుండి ఏడాదికి మూడుసార్లు పరీక్షల ప్రత్యే కంగా నిర్వహించాల్సి ఉందని, స్కూల్ గ్రాంట్ సరిపోదని, అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఎఫ్ఎల్ఎన్, ఎల్ ఐపి పరీక్ష పత్రాలను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మహబాద్ మండల అధ్యక్షులు జి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి రూ.12,000... హామీని అమలు చేయాలి : వ్యకాసా



నవతెలంగాణ-మరిపెడ

వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని, ఆ వాగ్దానం వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాసా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామంలో గ్రామీణ శ్రామికుల సర్వే నిర్వహించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ రెక్కల కష్టం మీద ఆధారపడి రోజుకు 8 గంటల నుండి 10 గంటల వరకు శ్రమిస్తున్న వ్యవసాయ కార్మికులకు రోజు వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రెండేండ్ల కోసారి కనీస వేతనాల జీఓను అనుసరించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, గ్రామ వ్యవసాయ కార్మికులు గుగ్గిళ్ళ లచ్చమ్మ, రాములు, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'కలం యోధుడు షోయబుల్లాఖాన్'

నవతెలంగాణ-మరిపెడ

నైజాం రజాకార్ల ప్రభుత్వాన్ని గడగడలాడించి భూస్వాముల దోపిడీ విధానాన్ని ఎదిరించి ప్రజల పక్షాన నిలబడిన కలం యోధుడు షోయబుల్లాఖాన్ అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గందశిరి రవి,మండల అధ్యక్షుడు సత్తార్ పాషా అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరవీరుడు, జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో హక్కుల సాధనకై జర్నలిస్టులుఉద్యమించాలన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ షోయబుల్లాఖాన్ నేటి తరాలకు తెలియజేసేలా పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని కోరారు. సీనియర్ జర్నలిస్టులు జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చన్న, గాడిపల్లి శ్రీశైలం, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా,యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, జర్నలిస్టులు శ్రీనివాస్, వేణు, గోవర్ధన్, నాగేందర్, నాగరాజు, ఉపెందర్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షోయబుల్లా ఖాన్ వర్ధంతి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణలో షోయబుల్లాఖాన్ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో షోయబుల్లా ఖాన్ చిత్రపటానికి పూలవాలేసి నివాళులర్పించారు.తుడుం దెబ్బ మండల అధ్యక్షులులి లిఫూనెం సందీప్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల అధ్యక్షులు సల్మాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు శ్రీధర్, మండల ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

షోయబుల్లాఖాన్‌కు టీయూడబ్ల్యూజే(ఐజేయు) నివాళి

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు షోయబుల్లాఖాన్ 76వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(ఐజేయు) గూడూరు మండల కమిటీ గురువారం ఘనంగా నివాళి అర్పించింది. షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్, కోశాధికారి కుందూరు కరుణాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కన్న వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి ఈసం సురేష్ ,బానోత్ నరసింహ, గంధసిరి రవీందర్, భీమగాని యాదగిరి, పానుగంటి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సంతాప సభ

నవతెలంగాణ-బయ్యారం

టీఎస్‌టీటీఎఫ్ సంఘం బాధ్యులు గంగావత్ రాజన్న సంతాప సభ మండల ప్రధాన కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యవస్థపక అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్చ నాయక్, వివిధ సంఘ నాయకులు మండల బాధ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి రావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర బాధ్యులు హామీ ఇచ్చారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాద్ పట్టణం 15వ వార్డు సుందరయ్యనగర్‌తండా, ఆర్‌టిసి కాలనీ, గిరిప్రసాద్‌నగర్ కాలనీలల్లో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. పార్టీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు రావుల రాజు పాల్గొని మంచినీటి బావులు, మురుగు గుంతల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. స్థానిక ప్రజలు జ్వరాలు, డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ బారినపడి ఇబ్బందులు పడుతున్నారని, పారిశుధ్య పనుల్లో భాగంగా తాము ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మరకల పుల్లారెడ్డి, బొమ్మరి నాగేష్, ఎండీ అనుష్, కొరవి రాము, నలమాస వెంకన్న, గొడుగు కుమార్, ఆవుల నరేష్‌రెడ్డి, కిషన్, చంద్రకర్‌రెడ్డి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి









నవతెలంగాణ-తొర్రూరు

ఎలాంటి ఆంక్షలు లేకుండా తెలంగాణ రాష్ట్ర రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తొర్రురు మండల కేంద్రంలో ఖమ్మం, వరంగల్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. మొదటగా రైతు రుణమాఫీకి రూ. 49,500 కోట్లు అవసరం అని చెప్పి, మళ్లీ మాట మార్చి కేబినెట్‌లో రూ.31వేల కోట్లు సరిపోతాయని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్ కేటాయించింది కేవలం రూ.26వేల కోట్లు మాత్రమే అన్నారు. ఇందులో కూడా మూడు విడతల వారీగా వేస్తూ చివరగా చేసిన రుణమాఫీ కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే అన్నారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. రైతులు పిలుపునిచ్చిన ధర్నాకు తాను మద్దతు తెలుపుతున్నానని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు సాగునీరు అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి, రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పొనుగోటి సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, రుణమాఫీ కానీ రైతులు పాల్గొన్నారు.

మరిపెడ జాతీయ రహదారిపై నిరసన

మరిపెడ : గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ప్రతి రైతుకు 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయలేక పోయారని, వెంటనే రుణమాఫీ చేయకుంటే అదే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మరిపెడ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సభలో రెడ్యా నాయక్ మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటనలకు, మంత్రుల ప్రకటనలకు పొంతన లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. రైతులను మళ్ళీ అప్పుల పాలు చేసేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్, గుగులోతు వెంకన్న, మాణిక్యం, గాదే అశోక్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవికుమార్, మరిపెడ మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు బాలాజీ, కాలు నాయక్, లతీఫ్, మసూద్, హుస్సేన్, పేపర్ శ్రీను, మాజీ కో ఆప్షన్ సభ్యులు మజీద్, తదితరులు ఉన్నారు.

చిన్నగూడూరు : రుణమాఫీ పేరట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ 100 శాతం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో రైతులను దగా చేశాడన్నారు. ధర్నా చేయడంతో రోడ్డు వైపుల పదుల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్, మాజీ ఎంపీపీ పద్మా వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గండి ఉప్పలయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగపతి రావు, కొమురెల్లి, ముత్తయ్య, చెక్కల శ్రీను, సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్, దారాసింగ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఇనుగుర్తి గ్రామ కమిటీ టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఆందోళన చేపట్టారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పై రైతులకు ఇచ్చిన హామీని కొర్రీలు లేకుండా చేపట్టాలని మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ఆకుల రవికి బీఆర్ఎస్, రైతు సంఘం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఇనుగుర్తి ఐఓబి బ్యాంకులో 1800 మందికి రైతులు రుణాలు తీసుకుంటే అందులో కేవలం 600 మందికి మాత్రమే బ్యాంకుల రుణమాఫీ అవ్వడం విడ్డూరమన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అయ్యేవరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. గ్రామ కార్యదర్శి గండు నాగన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, మంగ్యానాయక్, హరిచంద్ నాయక్, రామన్న నాయక్, గుండ్రపల్లి దేవేందర్, పప్పుల వెంకన్న, ఉమా గాని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

: మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

నవతెలంగాణ-బయ్యారం

షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాల ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ధర్నా - నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు తాతా గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరిప్రి య పాల్గొని ప్రసంగించారు. బయ్యారం మండలంలో మొ త్తం 11వేల పైచిలుకు రైతులు ఉంటే కేవలం 3 వేల మం దికి మాత్రమే రుణమాఫీ చేశారని, అదికూడా లేనిపోని షరతులు పెట్టి ఖాతాలలో డబ్బులు జమ చేయడం లేదని ఆరోపించారు. మిగిలిన 8వేలమంది రైతులకు కూడా బేషర తుగా రుణ మాఫీ చేయాలని కోరారు. అలాగే రైతు భరోసా సాయం అందించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి మొక్కను సంరక్షించాలి : జెడ్పీ సీఈఓ నర్మద



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షిం చాలని మహబూబాబాద్ జెడ్పీ సీఈవో నర్మద అన్నారు. వన మహోత్సవంలో భాగంగా 'నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద' అనే కార్యక్రమం తొర్రూరు మండలం అమ్మాపురం పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ... ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, ఈజీఎస్ ఈసీ బిందు, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, తొర్రూర్ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది వి వినయ్ కుమార్, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంజుల, యాకూబ్ రెడ్డి, ఈజీఎస్ టీఏలు శ్రీ కిషన్, సుధాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-బయ్యారం

బయ్యారం మండలంలోని జగ్నా తండాలో పోలీసులు కుడుంబా స్థావరాల పై గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లా డుతూ.. ఈ దాడుల్లో 12 లీటర్ల గుడుంబా, తయారీకి వాడే 100 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కొందరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం గుడుంబా, గంజాయి వంటి మత్తు పదార్థాల పై తండా వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాజెక్టు ఆఫీసర్ కె సత్తయ్య



నవతెలంగాణ-తొర్రూరు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన గణపతి విగ్రహాన్ని ఉపయోగించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాజెక్టు ఆఫీసర్ కె సత్తయ్య అన్నారు. గురువారం స్థానిక జెడ్‌పిఎస్ఎస్ హై స్కూల్‌లో విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాల తయారీపై ప్రదర్శన నిర్వహిం చారు. మట్టి విగ్రహాల వాడకం వలన పర్యావరణానికి ఎలాంటి హాని కలగదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడితే పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జేల్ల లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల దినోత్సవం



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని ఇండియన్ బ్యాంక్‌లో ఖాతాదారుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ మా ట్లాడుతూ వినియోగదారుల సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత ఉందని, అదనపు సిబ్బందిని కేటాయించి ఏజెన్సీ ప్రాంతానికి మరిన్ని సేవలు అందించాలని ఖాతాదారులు కోరగా అందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీను, అసిస్టెంట్ మేనేజర్ సాగర్, భద్రయ్య, వినయ్, అశోక్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలి

అదనపు కలెక్టర్లు ఆదేశం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో ప్రబలుతున్న విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ సూచించారు. గురువారం జిల్లాలోని సంబంధిత అధికారులతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ మండల స్థాయిలో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్స్, ఎంపీఓలు, సంబంధిత సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపల్ పరిధి, గ్రామస్థాయిలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పని చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు 15 రోజులకోసారి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రతి ఒక్కరి నీ చైతన్య పరచాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం డీఎంహెచ్ఓ కార్యాల యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ యూనిట్ 96766 21992 ను వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్, డీఈఓ రామారావు, సీపీఓ సుబ్బారావు, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ సైదా, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, బి.సి సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, మండలాల నుండి మున్సిపల్ కమిషనర్లు, వసతి గహాల ప్రిన్సిపాల్స్, ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఎంపీవోలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ జి మురళీధర్

నవతెలంగాణ-మహబూబబాద్

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ జి మురళీధర్ కోరారు. గురువారం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లక్ష్మీపురంతండాలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. డీఎంహెచ్ఓ సందర్శించి మాట్లాడుతూ... కంబాల పల్లి వైద్యాధికారికి మరో రెండు రోజులు లక్ష్మీపురం తండాలో క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఆశాలకు, సూపర్వైజర్లకు సూచించారు. అనుమానిత డెంగ్యూ కేసులుంటే రక్త నమూనాలు సేకరించి మహబూబాబాద్ లోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపించాలన్నిరు. డెంగ్యూ గా నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులకు పూర్తి చికిత్స అందించాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలలో ప్రజలను బాగస్వాముల్ని చేయాలన్నారు. లక్ష్మీపురం తండాలో నీరు నిలువ ఉన్న ప్రాంతాలు, తదిరవాటిని పూడ్చి వేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. ఈరోజు లక్ష్మీపురం తండాలో నిర్వహించిన మెడికల్ క్యాంపునకు 53 మంది హాజరైనారని అందులో జ్వరం పీడితులుగా ఐదుగురిని గుర్తించి వారికి రక్త పరీక్షలు చేయగా మలేరియా నెగెటివ్‌గా నిర్ధారించామన్నారు. ఒళ్ళు నొప్పులతో 23 మంది దగ్గు జలుబుతో 7గురు హాజరు కాగా వారందరికీ చికిత్సఅందజేసినట్టు చెప్పారు. నిల్వ నీటి గుంటలలో టీమోపాస్ స్ప్రే చేపించామన్నారు. గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మౌనిక, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలిశెట్టి రామకృష్ణ, ఎంపిహెచ్ఈఓ నరేష్, సూపర్‌వైజర్ సక్రి, స్థానిక ఎమ్ఎల్‌హెచ్ పి సంజన, గ్రామ కార్యదర్శి శృతి పాల్గొన్నారు.





మహిళల రక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- జూనియర్ కళాశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో మహిళలకు,విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎదుట కండ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. పులిపాటి, శ్రీ చైతన్య కళాశాలల ముందు విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు పేట్రేగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హత్యాచారాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోలకతాలో ట్రెయినీ వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటనలో నిందితుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాశ్, కన్వీనింగ్ కమిటీ సభ్యులు రాజేష్, రాకేష్, నాయకులు మహేష్, వినయ్, ప్రణయ్, మనస, మమత, సోని, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

హత్యాచార ఘటన నింధితులను శిక్షించాలి : జ్యోతిబసు

నవతెలంగాణ -మరిపెడ

కోలకత్తాలో డాక్టర్ మౌమీతపై అత్యాచారం జరిపి హత్య చేసిన కామాంధులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతి బసు అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ మరిపెడ జూనియర్ కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల నిర్భయ, ఫోక్సో చట్టాలను ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జూనియర్ కాలేజ్ అధ్యక్ష, కార్యదర్శులు అనిల్, ప్రసాద్ నాయకులు మానస, చాందిని, వర్షిని, సమత, వరుణ్, గణేష్,మునేష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వత్తులతో ఘన నివాళి

నవతెలంగాణ-కొత్తగూడ

డాక్టర్ మౌమిత హత్యాచార ఘటన నిందితులను కఠినంగా శిక్షించి మౌమిత కుటుంబానికి న్యాయం చేయాలని మండలంలోని మొండ్రాయిగూడెం గ్రామంలో స్నేహశిలా మహిళా సంఘం వీఓలు డిమాండ్ చేశారు. గురువారం కొవ్వొత్తులతో మౌమితకు నివాళులర్పించి వారు మాట్లాడారు. మహిళల కోసం ప్రత్యేక రక్షణ కల్పించాలని అన్నారు. గ్రామీణ పట్టణ మహిళలకు స్వగ్రామంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారి నరేష్, సీఏ కుమారస్వామి, మాజీ సర్పంచ్ బంగారి బారతి కిషన్ రావ్, మాజీ ఎంపీటీసీ బంగారి నారాయణ గ్రామ దొర పటేల్లు బంగారి కష్టయ్య, బొర్రయ్య, సూరయ్య, బిక్షం, యాకేందర్ మహిళా సంఘాలు, ఉద్యోగులు, రైతులు, యువ క్రాంతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల వారీగా తేదీని ప్రకటించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నెల్లికుదురు

రుణమాఫీ లబ్ధిదారులకు గ్రామాలవారీగా తేదీలు ప్రకటించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రైతుల రుణమాఫీ లిస్టులను అన్ని గ్రామ పంచాయతీలలో లిస్టు పెట్టాలని కోరారు. బ్యాంక్ అధికారులు ఒక్కొక్క గ్రామానికి రెండు రోజులు కేటాయించి విడుతల వారీగా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపల్లి సైదులు పెరుమాండ్ల పుల్లయ్య తోట శ్రీను తదితర రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
6
వరంగల్-ములుగు
శుక్రవారం ఆగస్టు 23, 2024 www.navatelangana.com

విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు మెరుగైన వైద్యం అందించాలి: డీటీడీవో

నవతెలంగాణ-ములుగు



గిరిజన వసతి గృహాలు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజు న్యాయమైన భోజనం తో పాటు మెరుగైన వైద్యం కూడా అందించాలని డీటీడీవో దేశి రామ్ తెలిపారు. గురువారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల హెచ్ఎం, హెచ్‌డబ్ల్యూఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కమిటీ లు బాగా పనిచేయాలని, విద్యార్థులందరికీ వైద్య పరీక్షల స్క్రీనింగ్ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ఫుడ్ కమిటీ, డ్రగ్స్ కమిటీ లు ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. మెనూ, విద్యుత్ సమస్యలు, పారిశుధ్యం, ఇతర సమస్యల గురించి హెచ్ఎం, వార్డెన్‌లతో చర్చించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వార్డెన్ లు పాల్గొన్నారు.

బల్దియాలో.. పెట్రోల్ డీజిల్ మాయం..!

కార్యాలయం సిబ్బందికి సైతం పెట్రోల్ కూపన్లు
దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం
కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-వరంగల్



బల్దియాలో పెట్రోల్, డీజిల్ పక్కదారి పడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. జవాన్లు ఫీల్డ్ వర్క్ చేస్తున్నారని గతంలో వారికి పెట్రోల్ కూపన్లు ఇచ్చేది కాని గతంలో కలెక్టర్ పమేలా సత్పతి ఉన్నప్పుడు జవాన్‌లందరికీ సైకిళ్లను ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో సైకిళ్లను అందజేశారు. జవాన్లు వారికి కేటాయించిన డివిజన్‌లో సైకిల్ మీద తిరుగుతూ పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తూ పరిస రాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, అదేవి ధంగా సైకిల్ మీద వెళ్లి విధులు నిర్వర్తించడం వల్ల శారీరకంగా వ్యాయామం చేసినట్టు ఉంటుందని, సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి మంచిదని దాంతోపాటు వారికి బల్దియా నుండి పెట్రోల్ ఇవ్వవలసిన అవసరం ఉండదని, ఒకవైపు పెట్రోల్ ఆదా అవుతుందని, మరొక వైపు కాలుష్యం నివారణ కూడా అవుతుందని అందువల్లనే వారికి సైకిళ్లని ఇస్తే ఏ ఒక్క రోజు కూడా సైకిల్ మీద డివిజన్లలో తిరిగి విధులు నిర్వర్తించిన సంఘటనలు ఎక్కడ కనబడలేదని అనుకుంటున్నారు. కాని ప్రస్తుతం జవాన్లు ఎవ్వరు కూడా సైకిళ్లను ఉపయోగించు కున్న దాఖలాలు కనబడట్లేదు. ప్రతి ఒక్కరికి సైకిల్ ఇచ్చిన తర్వాత కూడా జవాన్లకు యథావిధిగా పెట్రోల్ కూపన్ లు కూడా తీసు కోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వారితోపాటు వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పనిచేసిన కొంత మంది సిబ్బందికి కూడా పెట్రోల్ కూపన్లు తీసుకుంటున్నట్లు సమాచారం. కొంతమంది ఇంటి నుండి వచ్చి బల్దియా ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం బల్దియాకు సంబంధించిన పెట్రోల్ నే వాడుతున్నారనే చర్చ సాగుతుంది. ఫీల్డ్ వర్క్ లేని, కార్పొరేషన్ లో పనిచేసే సిబ్బందికి బల్దియా పెట్రోల్ ఎందుకు ఇవ్వాలని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రతి వింగ్ అధికారికి అద్దె వాహనాలను ఉపయోగించుకోవడానికి ప్రతి నెల సుమారు రూ. 33 వేలు ప్రభుత్వం అందజేస్తుంది. వాహనంలో పెట్రోల్ పోపించే బాధ్యత వాహన యజమానిదే కాని సమీప బంధువుల పేరు మీద కొన్ని వాహనాలు ఉండటం, మరికొన్ని వాహనాలు కొంతమంది అధికారులు తమ సొంత వాహనాలను వాడడంతో పాటు అందులో బల్దియా పెట్రోల్ వాడుతున్నట్లు సమాచారం. ప్రతి నెల లక్షల కొలది వేతనాలు పొందుకొని ఇలా ప్రభుత్వ ఆదాయాన్ని తమ ఆదాయంగా మలుచుకున్నప్పటికీ సదరు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. బల్దియా ఆదాయాన్ని కొంతమంది బల్దియా వింగ్ అధికారులే గండి కొడుతున్నారనే చర్చ సాగుతుంది. కాబట్టి సదరు అధికారులపై కమిషనర్, మేయర్ ఏలాంటి చర్య లు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి: కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ-ములుగు

రాబోయే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ పంచాయితీల సెక్రటరీలు, గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ టి-పోల్‌లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా టీ- పోల్ లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈశిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బంధాల అభయారణ్యంలో 4జీ సేవలు..

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ టవర్ సేవలను ప్రారంభించిన ఎస్పీ

నవతెలంగాణ -తాడ్వాయి



దశాబ్దాలు గడుస్తున్నా ములుగు అభయారణ్యాలలో నో, సిగ్నల్స్ ఎన్నాళ్లకు పోలీస్ శాఖ వారి కృషితో పలు దఫాలుగా ఎయిర్‌టెల్ యాజమాన్యంతో సంప్రదింపులు, చర్చలు అనంతరం ఎయిర్టెల్ నెట్‌వర్క్ వారు 4జీ సేవలతో కూడిన సెల్ టవర్ ను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్థాపించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. పోలీసులు ద్విచక్ర వాహనాలు ద్వారా బంధాలకు చేరుకుని ఎయిర్టెల్ నెట్‌వర్క్ సేవలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ యొక్క ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ టవర్ సేవలు బంధాల, పోచాపూర్, బొల్లెపెల్లి, అల్లిగూడెం, నర్సాపూర్(పిఏ) మారుమూల గ్రామాల ప్రజలు లబ్ది పొందుతారన్నారు. ఇంతకాలం నెట్‌వర్క్ లేక మారు మూల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర సేవలు అయిన పోలీస్, వైద్యం, అగ్నిమాపక అధికారులను సంప్రదించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వైద్య సేవల కోసం సమాచారం అందించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇకపై అలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం ద్వారా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే మేడారం నుండి తాడ్వాయి, తాడ్వాయి నుండి పస్రా మధ్య నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే దిశగా నెట్‌వర్క్ టవర్లను నిర్మాణం కోసం ప్రతిపాదన పంపించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో నెట్‌వర్క్‌సమస్య ఉన్నా మరిన్ని ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. ఏజెన్సీలోని బంధాల గ్రామంలో సెల్ టవర్ నిర్మాణానికి ప్రతినిత్యం శ్రమించిన ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సిఐ రవీందర్, తాడ్వా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిలను ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ఆపరేషన్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ సదానందం, పస్రా సిఐ గద్ద రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్లు రమేష్ బాబు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు నంది అవార్డులు ఇవ్వాలి

ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి నరసింహ


నవతెలంగాణ-కాశిబుగ్గ



జానపద కళాకారులకు నంది అవార్డులు ఇవ్వాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా గురువారం శివనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జానపద కళాకారుల వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు, హెల్త్ కార్డులు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. అంతరించిపోతున్న ప్రజా కళల్ని, ప్రజాసాహిత్యాన్ని జానపద పౌరాణిక యక్షగానం, ఒగ్గు కథ కోలాటం, ఒగ్గుడోలు చిరుతల రామాయణం, గుసాడి, మధుర, ఆదివాసి గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలన్నారు. ప్రాశ్చాత్య పోకడలో మన సంస్కృతిని బతికించుకోవలసిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ, కేతరాజు ఉప్పలయ్య, రేగుంట చంద్రశేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు గన్నారపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుప్రియ, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి: ఎంపీడీవో

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని రుద్ర గూడెం గ్రామంలో గురు వారం మహిళా సంఘం ఆధ్వర్యంలో నాటు దాం ఒక చెట్టు-అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో నరసింహమూర్తి పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. అనంతరం మహిళా సంఘం సభ్యులతో గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలను నాటించారు. ఈకార్యక్రమంలో ఏపీవో వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శి పద్మనాభ స్వామి, మహిళా సంఘం సీఏ లు అంజలి, సుదర్శన్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలి

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

నవతెలంగాణ-మంగపేట:



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు అనుగుణంగా తక్షణమే రైతులకు రూ.రెండు లక్షల పూర్తి రుణమాఫీని చేయాలని కోరుతూ గురు వారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో కొద్దిసేపు రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అక్కడి నుండి రైతు వేదిక వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు రూ.రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని కోరుతూ కార్యాలయంలోని సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, పీఎసీసీఎస్ చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మలికంటి శంకర్ యడ్లపల్లి నరసింహారావు కర్రీ శ్యాంబాబు, సిహెచ్ రాజేందర్, నూతన కంటి ముకుందం, గోస్కుల లక్ష్మి మైనార్టీ నాయకుడు అఫ్జల్, నాయకులు నూనె లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి. రాజ మల్ల సుకుమార్. నిమ్మగడ్డ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై గోడ ప్రతుల ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు:



ర్యాగింగ్, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలు, బస్టాండ్ గోడలపై గోడ పత్రికలు ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఇంచర్ల లో గల తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నందు ర్యాగింగ్ చేస్తే కలిగే నష్టాలపై పై విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాగింగ్ వ్యతిరేక గోడ ప్రతులను ఆవిష్కరించారు. అదేవిధంగా ములుగు బస్టాండ్ ల గోడపత్రికలను అంటించారు. ములుగు సిఐ వి శంకర్, ములుగు ఎస్ఐ సీహెచ్. వెంకటేశ్వర్‌రావు, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాగింగ్‌కు పాల్పడినా.. ప్రోత్సహించినా..చట్టప్రకారం నేరం

గోడపత్రికను ఆవిష్కరించిన ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-ములుగు

ర్యాగింగ్ కు పాల్పడినా, ప్రోత్సహించినా చట్టప్రకారం నేరమని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా తన కార్యాలయంలో గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో చదువుకునే పైతరగతి సీనియర్ విద్యార్థులు తమ క్రింది తరగతి జూనియర్ విద్యార్థులను వేధించడం, దూషించడం, కొట్టడం అగౌరవపరచడం మానసికంగా, శారీరకంగా, లైంగికంగా వేధించడం, అమర్యాదగా ప్రవర్తించడం నేరపూరీత ఉద్దేశం కలిగి ఉండడం, వారిని నిరోధించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం, ఆర్థిక దోపిడి అనగా డబ్బులు లాక్కోవడం లేదా బలవంతంగా ఖర్చు పెట్టించడం వంటి చర్యలను ర్యాగింగ్ గా పరిగణించబడతాయని తెలిపారు.ర్యాగింగ్ కు పాల్పడే విద్యార్థి పై క్రింది చర్యలు తీసుకోబడతాయన్నారు. పాఠశాల లేదా కళాశాలలో అడ్మిషన్ రద్దు చేయబడుతుందని, పాఠశాల, కళాశాల నుండి సస్పెండ్ చేయబడునని, పోలీస్ విచారణకు గురి అవుతారని, నిరూపణ అయితే ర్యాగింగ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, తద్వారా భవిష్యత్తును తమ జీవన ప్రగతిని కోల్పోతారన్నారు. అన్నారు. కావున ఎవరు కూడా ర్యాగింగ్ పాల్పడవద్దని తోటి విద్యార్థులను గౌరవించి తమ తల్లిదండ్రుల ఆశయాలను, కళలను సహకారం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్పీ తెలిపారు.

పోలీస్ శాఖ ద్వారా ర్యాగింగ్ నిర్మూలించడానికి చేపట్టిన చర్యలు..

పాఠశాలలు, కళాశాల వద్ద మఫ్టీలో పోలీస్ అధికారులచే నిఘా, ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పాఠశాలలో, కళాశాలలో పోలీస్ అధికారి ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని ర్యాగింగ్ ని నిర్మూలించాలని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే ములుగు పోలీసు వారికి 8712670120 అను నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ములుగు మహేష్ బి.గితే, డీఎస్పీ నలువాల రవీందర్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వైద్యాధికారి అప్పయ్య
విధులకు హాజరుకాని వైద్యాధికారికి మెమో జారీ

నవతెలంగాణ -తాడ్వాయి



సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని, వైద్య సేవలు అంది ంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకు ంటామని ములుగు జిల్లా వైద్యా ధికారి అల్లెం అప్పయ్య హెచ్చరించారు. మండలంలోని కొడిశెల ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని గురువారం డీఎంహెచ్‌వో ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరి శీలించారు. కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే ఇద్దరు డాక్టర్లు. ఒకరు శిక్షణకు హైదరాబాదు వెళ్లారు. మరో వైద్యుడు గౌతం విధులకు హాజరు కాలేదు. విధులకు హాజరుకాని గౌతమ్ వైద్యునికి మెమో జారీ చేశారు. స్టాఫ్ నర్స్ కు ఇంటింటికి సర్వే నిర్వహించి జ్వర పీడితులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషి యన్, ఆశ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

సంబంధిత పత్రాలను 24న జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సమర్పించాలి
జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణినీ

నవతెలంగాణ-ములుగు



కేజీబీవీలలో పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగులు బదిలీల కోసం ఈనెల 22, 23 తేదీల్లో ఆన్‌లన్ తెలుసు కోవాలని, సంబం ధిత పత్రాలను 24న జిల్లా విద్యాధి .ధికారి కార్యాలయంలో సమర్పిం చాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని గురువారం తెలిపారు. డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష, తెలంగాణ ఆదేశానుసారం రాష్ట్రంలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పిజిసిఆర్టిలు, సిఆర్టిలు, ఎఎన్ఎమ్ లు, అకౌంటెంట్లు, పిఇటీలు ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఒక కెజిబివి నుండి వేరే కెజిబివిలకు, వేరే జిల్లాలో గల కేజీబీవీలకు మార్పును కోరు వారు తమ అభ్యర్ధనలను సమగ్ర శిక్షా వెబ్‌సైట్https://transfers.cdse.telangana.gov.in నందు ఆన్‌లైన్‌లో ఈనెల 22 నుండి 23 వరకు దరఖాస్తు చేసుకొని, దాని సంబంధిత ప్రతులు 24 న జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందన్నారు. ఇట్టి ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడునని, దీనికి సంబంధించిన సమగ్ర వివరాలు, సూచనలు, మార్గదర్శకాలపై వెబ్‌సైట్ యందు పొందుపరచబడినాయని తెలిపారు.

గుడుంబా నిర్మూలన అందరి బాధ్యత



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

పల్లెల్లో మారుమూల గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్న గుడుంబాను అరికట్టేందుకు గ్రామస్తులు, యువత, మహిళలు సహకరించాలని స్థానిక ఎస్సై తాజొద్దీన్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎస్సై హాజరై మాట్లాడారు. గుడుంబా తాగడం వల్ల పూర్తి అనారోగ్యానికి గురవుతున్నారని, దాని వల్ల సంపాదించిన డబ్బు అంతా కూడా ఆస్పత్రులకు పరిమితమవుతుందన్నారు. గుడుంబాను నిర్మూలించడానికి మహిళలు ముందు అడుగు వేయాలన్నారు. యువతను సైతం చిత్తుచేసే మత్తు పదార్థాలను అరికట్టేందుకు కూడా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. మత్తు పదార్థాలకు యువత బానిసై వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గ్రామాల్లో గుడుంబావిక్రయాలు, తయారీ, మత్తు పదార్థాలు విక్రయించిన, కొనుగోలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్కై హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే 100 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలన వాల్‌పోస్టర్లను పోలీసులు ఆవిష్కరించి ప్రదాన కూడళ్లలో అంటించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఫత్తె మహ్మద్, చేల వినయ్, గ్రామస్తులు, మహిళలు, పోలీసులు పాల్గొన్నారు.

కల్లెడలో వీధి లైట్లు లేక ఇబ్బందులు

అధికారులు వీధిదీపాల మరమ్మత్తులు చేపట్టి అమర్చాలి

నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని కల్లెడలో వీధి లైట్లు లేక స్థానిక ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం తో సాయంత్రం ఆరు గంటలు దాటితే గ్రామంలో ఏఒక్క విద్యుత్ స్తంభానికి వీధి లైటు ఉండదు. చీకట్లో వృద్ధులు, చిన్నపిల్లలు, యువతీయువకులు ఎందరో వారి వారి పనుల కోసం వెళుతూఉంటారు. చాలావరకు వర్షాకాలంలో విష పురుగులు, క్రిమి కీటకాలు, పాములు భయం ఉంటుంది. ఈక్రమంలో వీధి దీపాలు లేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇట్టి విషయంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం బోనాలు పండుగ కోసం గ్రామంలో వీధి లైట్లు మరమ్మత్తులు చేశారు. అవి కేవలం నాలుగు ఐదు రోజుల వరకే వున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామం లో వీధి దీపాలు మరమ్మత్తులు చేపట్టి లైట్లు అమర్చాలని స్థానికులు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడిగా మోయినోద్దీన్ ఎన్నిక

నవతెలంగాణ- పర్వతగిరి



వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్ష, కార్యదర్శులు సొల్లూరి రఘు, సదానందంల ఆధ్వర్యంలో గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పర్వతగిరి మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా ఎండీ.మోయినోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సరిత, కోశాధికారిగా జి.రాజు, సహాధ్యక్షులుగా జి.అశోక్, ఉపాధ్యక్షులుగా డి.మాధవుడు, ఎం. చైతన్య, సహాయ కార్యదర్శిలుగా ఎం.దయాకర్, కె.రమాదేవి, పబ్లిసిటీ ఇన్‌ఛార్జులుగా టి.విజయ్ కుమార్, ఎం.విక్రమ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు మొయినోద్దీన్ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

గృహజ్యోతి అమలు కాని లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన లో ఉన్న ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గహజ్యోతి పథకం అమలు కాని లబ్దిదారులు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని పర్వతగిరి ఏడీఏ చంద్రమౌళి తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు పేపర్, కరెంట్ బిల్ పేపర్ జీరాక్స్ ప్రతులతో సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో లేదా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ప్రజా పాలన సేవా కేంద్రం లో గాని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుంది

బీఆర్ఎస్ ప్రతిపక్ష ఉనికికే రైతు రుణమాఫీపై నిరసనలు
కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్

నవతెలంగాణ- నెక్కొండ



రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలది ఆర్భాటం మాత్రమేనని రైతులు చేస్తున్న ధర్నాలు కాదని, కేవ లం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేస్తు న్న ధర్నాలు మాత్రమేనని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్ అన్నారు. నెక్కొండలో గురు వారం విలేకరులతో హరి ప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రుణమాఫీపై చేపట్టిన ధర్నా కార్యక్రమంలో రైతులు ఎవరు పాల్గొన లేదని, రైతులను బీఆర్ఎస్ వంచించాలని చూస్తుందన్నారు. మొదటిసారిగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఒకేసారి రూ.రెండు లక్షల రుణమాఫీ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టడం గొప్ప విషయమన్నారు. గతంలో కేసీఆర్ తన ఫామ్‌హౌస్ లో ఎకరం విస్తీర్ణంలో క్యాప్సికం పంట పండించి కోటి రూపాయలు సంపాదించానని చెప్పి ఆ తారక మంత్రం 10 ఏళ్ల నుండి తెలంగాణ రైతులకు ఎవరికీ తెలుపకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులకు బేడీలు వేసినప్పుడు ఈ బీఆర్ఎస్ నాయకులు ఎక్కడికి వెళ్లారని, వరి పంట వేస్తే ఉరి అని కేసీఆర్ అన్నప్పుడు మీరు ఎక్కడికి వెళ్లారని ఎద్దేవా చేశారు. ఎవరికైనా రుణమాఫీ కాని రైతులుంటే రైతు వేదికల దగ్గర, మండల వ్యవసాయ అధికారుల దగ్గర ఫిర్యాదు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వర్తిస్తుందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. బీఆర్ఎస్ ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వాన్ని బదనాం చేయాలని రైతులతో రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు.

వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా తీర్చిదిద్దాలి

ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరానికి ప్రత్యేక నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దాలని ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కాశిబుగ్గలో ఎంసీపీఐ (యూ) ఏరియా కమిటీ జనరల్ బాడీ సమావేశం ప్రేమలత అధ్యక్షతన నిర్వహించగా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరం రాష్ట్రంలోని హైదరాబాద్ తర్వాత విస్తరిస్తున్న నగరమన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా ప్రకటించాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం నగర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పేదలను మభ్యపెట్టి కాలం గడిపిందన్నారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలాంటి మోసపూరిత హామీలకు పాల్పడకుండా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి ఇళ్ల నిర్మాణానికి రూ. 5లక్షలు అందించాలన్నారు. అలాగే పేదల కాలనీలు మురికివాడల అభివృద్ధికి నిధులు కేటాయించి ప్రణాళిక బద్ధంగా మౌళిక వసతులు కల్పించాలన్నారు. లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర నాయకులు అయిత నగేష్, అజయ్, పద్మా శిరీష, దేవరాజు, ప్రభాకర్, రాజేందర్, అజయ్, అనూష పాల్గొన్నారు.

కాశిబుగ్గ ఏరియా కన్వీనర్ గా గోవర్ధన్ రాజ్ నియామకం

ఎంసీపీఐ(యూ) కాశిబుగ్గ ఏరియా కమిటీ కన్వీనర్‌గా పరిమళ గోవర్ధన్ రాజును నియమిస్తున్నట్లు ఆపార్టీ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ తెలిపారు. పార్టీ నియమ నిబంధనకు లోబడి ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న గోవర్ధన్ సేవలను గుర్తించి ఏరియా కమిటీ కన్వీనర్‌గా నియమించినట్లు జగదీశ్వర్ తెలిపారు.

'ఎమ్మెల్సీ రవీందర్‌రావును విమర్శించే స్థాయి వారికి లేదు'

నవతెలంగాణ-గూడూరు

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావును విమర్శించే స్థాయి మీది కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, ఉద్యమ కారుడు బీఆర్ఎస్ సీనియర్ నేత దేవేంద్రచారి అన్నారు మంగళ వారం ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ రవీందర్రావు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రుణమాఫీ సక్రమంగా జరగలేదని విమర్శిస్తే వక్రీకరించి గూడూరు కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. గూడూరు మండలంలో అన్ని గ్రామాలలో రుణమాఫీ ఎంత మంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలుస్తుందన్నారు. 50శాతం మంది రైతులకు రుణమాఫీ చేసి గొప్పలు చెప్పుకుంటున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య రాజు , రమేష్, విజయ్, నవీన్, శీను, మోహన్ ఉపేందర్లు పాల్గొన్నారు.



జనవికాస ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని గోపాలగిరి గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా సెంటర్ మేనేజర్ వై. రమ మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించడం చాలా సంతోషకరమన్నారు. సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ కోట నరేష్ మాట్లాడుతూ గ్రామస్తులు ఉచితంగా అందించే వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.160 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి టి.మంజుల,గ్రామ కారోబార్ శ్రీధర్, కోఆర్డినేటర్లు శైలజ, శోభరాణి, మెడికేర్ హాస్పిటల్ సిబ్బంది కిరణ్, రాధాకష్ణ, సందీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దేశభక్తి పాటల పోటీల్లో హోలీ వర్డ్స్‌కు అవార్డు

నవతెలంగాణ-మహాబూబాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం డిపార్టమెంట్స్ అఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చర్ వందేమాతరం ఫౌండేషన్ నిర్వహించిన దేశ భక్తి పాటల పోటీలలో హెూలీ వర్డ్స్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రంలోనే ఉత్తమ ప్రదర్శన కనబర్చి అవార్డు గెలుచుకున్నారని పాఠశాల డైరెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం సదరు విద్యార్థులకు కీర్తి, నిస్సి, అలేఖ్య, మిన్హా ఫిర్దోస్, స్వప్న మహిమ, రుబీనా, జెస్సి, అస్రా, నిహారిక లకు సర్టిఫికెట్స్ మెమొంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ ఎస్తేరు జయశ్రీ, ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, వైస్- ప్రిన్సిపాల్ సాహితి, డైరెక్టర్ అనుదీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జ్వరంతో జీపీ కార్మికుడు మృతి

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండలంలోని పాత తండా గ్రామపంచాయతీ కార్మికుడు ఇస్లావత్ చీన్య నాయక్ (60) విష జ్వరంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇస్లావత్ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం.. పాత తండా గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న ఇస్లావత్ చీన్య కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని తెలిపారు.



'యువత ఉద్యమించాలి'

నవతెలంగాణ-గార్ల

ఉద్యోగ,ఉపాధి అవకాశాల కొరకు యువత ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఎఐకేయంఎస్ జాతీయ ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్ లో పివైయల్ అధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ మార్కెట్ పై పెత్తనం కోసం బహుళ సామ్రాజ్యవాద దేశాలు పోటీపడుతున్నాయని, చిన్నచిన్న దేశాలపై మారణహెూమాన్ని సృష్టిస్తున్నాయని అన్నారు. జియోనిస్ట్ ఇజ్రాయెల్ పాలకులు పాలస్తీనా పై దురాక్రమణ కోసం గాజాలో వేలాది మందిని అతిక్రూరంగా దాడులు చేసి హత్య చేశారని అన్నారు. బంగ్లాదేశ్ లో హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగుల ఆందోళనలను హిందు వ్యతిరేక ఆందోళనగా మతోన్మాద మీడియా, సంఘ్ పరివార్ శక్తులు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం,దారిద్ర్యం విలయతాండవం చేస్తున్నాయని అన్నారు. ప్రజలకు కనీస అవసరాలను గాలికి వదిలి, కార్పొరేట్,బహుళజాతి సంస్థల ఆదాయాన్నీ పెంచడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నాలను కొనసాగిస్తున్నదని అన్నారు. సామ్రాజ్యవాద, కార్పొరేట్ దోపిడీపై, పాలకుల దివాలకోరు విధానాలపై ప్రగతిశీల యువకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ముందుగా సంఘం జెండాను ఇందూరు సాగర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొలా లక్ష్మీ నారాయణ,నాయకులు అవునూరి మధు,జి.సక్రు, లింగన్న, రమేష్, సిహెచ్ గణేష్, రవి,పాపిరెడ్డి, మోతిలాల్,మనోహర్ నర్సయ్య,ఆంజనేయులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

నేడు మానుకోటలో జాబ్ మేళా

జిల్లా ఉపాధి కల్పన అధికారి టి రజిత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ లోని సెలెక్ట్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ టాటా కంపెనీ వారి అధీకృత డీలర్ శాఖలలో సేల్స్ ఎగ్జిక్యుటివ్,రిసెప్షనిస్ట్ ఖాళీల కొరకు అర్హత కల్గిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పిస్తున్నామని, నేడు(23.08.2024) జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి టి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో ఉన్న పోస్టులకు 23 -30 ఏండ్లలోపు అభ్యర్థులు డిగ్రీ అర్హతతో నెలకు 10 వేల నుండి 15 వేల వరకు వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు నేడు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 2గంటల వరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళాకు విద్యార్హతల సర్టిఫికెట్లు,రెజ్యూమ్ తో హాజరవ్వాలని కోరారు. ఈఅవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని, మరిన్ని వివరాలకు సంస్థ హెచ్ఆర్ 8008017487లో సంప్రదించొచ్చని ఆమె సూచించారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంచాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశంచారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు నియంత్రణ చర్యలపై గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్యాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 27 కేసులు నమోదు అయ్యాయని, మళ్ళీ అదే నెలల్లో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలతో వైద్యాధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి రోజు వ్యాధులు నమోదుపై నివేదికలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. రానున్న రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని సమయ పాలన పాటించాలని స్పష్టం చేశారు. పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలున్న ప్రాంతాలను గుర్తించి దోమలు వ్యాప్తి జరుగకుండా టెమో పాస్ మందు స్ప్రే చేయాలని తెలిపారు. ఎలీసా పరీక్ష తదుపరి మాత్రమే డెంగీ వ్యాధి నిర్ధారణ చేయాలని అన్నారు. తక్షణమే ప్రాథమిక, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించాలని, అనుమానిత కేసులకు ఎలీసా పరీక్షలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 47 ప్రైవేట్ ఆసుపత్రులున్నాయని, వైద్య పరీక్షలు తనిఖీ చేయాలని ఆదేశించారు. అనవసరపు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 225 అనుమానిత కేసులకు పరీక్షలు నిర్వహించామని వాటిలో 9 డెంగీ, 2 మలేరియా కేసులు గుర్తించినట్లు తెలిపారు. ప్రాథమిక దశలో వ్యాధి గుర్తించడం వల్ల తక్షణమే వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తద్వారా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. డెంగీ నమోదు జరిగిన ప్రాంతాల్లో సమీపంలోని 50 ఇళ్ల వరకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మంగళ, శుక్రవారాల్లో క్రమం తప్పక డ్రై డే కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని, డ్రై డే కార్యక్రమాలు నిర్వహణలో లార్వా విచ్ఛిన్నం చేయు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు ఆహ్లాదకరమైన. మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొమురయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవి రాథోడ్, ఉమాదేవి, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.



25న ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సు

ఐఎలపీఏ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 25న హైదరాబాద్ మాసాబ్ టాంక్ వద్ద జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు బీసీ న్యాయ వాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఐఎల్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం దేవరాజ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన గోడపత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. నేడు అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతుందని అన్నారు. జుడీషరీలో బిసిలకు సముచిత వాటా దక్కడం లేదని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధన కోసం జరిగే పోరాటంలో ముందుండాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ మాట్లాడుతూ ఈ నెల 25 న జరుగు సదస్సుకు బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవు తున్నారని, గౌరవ అతిథిగా హై కోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందతోపాటు బీసి కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ హాజరవుతున్నారని తెలిపారు. స్థానిక బార్ అసోసియేన్ అధ్యక్షులు కల్వల ప్రవీణ్ రాజు మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారి జరుగుతున్న ఒబిసి న్యాయవాదుల సదస్సుకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు మాధవ కష్ణ, సాయిని నరేందర్, నరహరి, తొర్రూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకష్ణ, కోశాధికారి సైదులు, ఏజీపి బండపల్లి వెంకన్న, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాకు నూతనంగా పౌరసరఫరాలశాఖ జిల్లా అధికారిగా కే శ్రీనాథ్, జిల్లా మేనేజర్‌గా పి రాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం వారు వేర్వేరుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు.

స్వీయ రక్షణ చర్యలు పాటించాలి

మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణాన్ని ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు వ్యాధుల బారిన పడకుండా స్వీయ రక్షణ చర్యలు పాటించాలని మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు, చెప్పులు, రక్షణ పరికరాలు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న కౌన్సిలర్ సలీం, మేనేజర్ శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్లు శ్రీధర్, లత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బాయిల్డ్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాయిల్డ్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు వెంగల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు గురు వారం సాయంత్రం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం పాలకవర్గ సభ్యులు జిల్లాలో బాయిల్డ్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నడిపెల్లి ప్రశాం త్‌రావు, ట్రెజరర్ కల్లూరి కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ పెండెం రేపాల్ , కార్యవర్గ సభ్యులు జీ. నర్సింగరావు, బీ. శ్రీనివాస్ రావు, కే. రవీందర్, యం. కార్తీక్, ఎస్. రాజు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని 18 గ్రామపంచాయతీలలో గురువారం 'నాటుదాం ఒక చెట్టు- అమ్మ పేరు మీద' కార్యక్రమంలో భాగంగా ఒకే రోజు పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టామని ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, మెట్లు, కూలీలు పాల్గొని సుమారు మండలంలో వెయ్యి మొక్కలకు పైగా నాటినట్టు చెప్పారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షిఒంచాలని అన్నారు.

హత్యాచార ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-గార్ల

కలకత్తాలో వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమిత పై అత్యాచారం చేసి హత్య చేసిన కామాంధులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. కలకత్తా లో వైద్య విద్యార్థిని హత్య లో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో జూనియర్ కళాశాలలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాచారం సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ప్పటికి కేంద్రం,బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు స్పందించకుండా నిందితులను కఠినంగా శిక్షించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. దేశంలో ఉన్న మహిళలకు, విద్యార్థినీలకు రక్షణ కల్పించడంలో కేంద్రములో ఉన్న బిజెపి,బెంగాల్ లో టియంసి ప్రభుత్వాలు విఫలమైయాయని విమర్శించారు. మహిళలపై, విద్యార్థినీలపై జరుగుతున్న అఘాయిత్యాలని ఆపడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుమన్, వీరన్న, అన్వేష్, తరుణ్, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే..

రుణమాఫీపై దయాకర్‌రావు వ్యాఖ్యలు సరికాదు : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు బొమ్మెరబోయిన రాజు యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ విషయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేస్తున్న విమర్శలు అర్థం లేనివని పేర్కొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీరు రాకుండా చేసిన ఘనత దయాకర్‌రావు దేనని విమర్శించారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్ద వంగర మండలంలోని అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, ఉప్పరగూడెం గ్రామాల్లోని పంట సాగుకు ఎస్సారెస్పీ జనాలు తీసుకొస్తామని చెప్పి, అధికారం పోయిన తర్వాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సాగునీరు అందించడం లేదని చెప్పడం హాస్యాస్పద మన్నారు. గతంలో ఎర్రబెల్లి ఎస్సారెస్పీ జలాలతో ప్రతి గ్రామంలోని చెరువులను నింపుతామని కొల్లి బొల్లి మాటలు చెప్పి, కాలయాపన చేశారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వారనే ఉద్దేశంతో ఉప్పుగల్ రిజర్వాయర్ పనులు జరగకుండా జాప్యం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. పాలకుర్తి ని యోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సొంత నిధులతో పనులు చేయిస్తున్నారని, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల్లోని రైతులకు సాగు నీరందిం చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకన్న, నాయకులు గోపాల్ నాయక్, బానోత్ సోమన్న, దాసరి శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, సుధగాని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రజా సంఘాలు ఏఐఎస్ఎ, విసికె ఎమ్మార్పీఎస్, టీఎస్ఐ, ఎఫ్‌టియ బీఎస్‌యు సీపీఐఎంఎల్ లిబెరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్‌తో ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విద్యారంగలోని మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాల హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం నాణ్యమైన విద్య అందించడం లేదని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టల్‌లో మహిళల ఆరోగ్యం కోసం భద్రత కోసం ప్రత్యేకమైన వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌యు ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంద సురేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఆర్గనైసింగ్ సీక్రెట్ చంద్రగిరి శంకర్, విసికె పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి అంబాల అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల దేవరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, జిల్లా కార్యదర్శి బచ్చుల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | ఆగస్టు 23, 2024 | www.navatelangana.com

ప్రాథమిక పాఠశాలకు బ్యాగులు, స్టేషనరీ అందజేత



నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ జనగామ విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, టై, బెల్ట్, ఐడి కార్డులు పెన్నులు,పెన్సిళ్లు, స్టేషనరీలను అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎం దూడల రమేష్ మాట్లాడుతూ జోన్ ఛైర్మన్ పజ్జూరి జయహరి తాను పుట్టిన గ్రామానికి ఎంతో కొంత చేయాలని, తాము చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, పేదవిద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో వారి అవసరాలను తీర్చడానికి తోడ్పడితే వారు జీవితాంతం గుర్తు పెట్టుకోవడమే కాకుండా వారు ఉన్నత స్థానాలకు ఎదిగిన తర్వాత ఎంతోమందిపేదలను ఆదుకోవడానికి ముందుంటారని, ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. దాత పజ్జూరి జయహరిని అభినందిస్తూ ఈ సమావేశాల్లో పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వి.ఆశలత, కృష్ణజీవన్ బజాజ్, మెంబర్ చిదురాలబాబు, పగడాల విజయ, పగడాల నరసింహులు, పి.విద్యావతి, పి.లలిత, మమతలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన బండ లచ్చమ్మ కుటుంబాన్ని గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ సభ్యులు గురువారం మతురాలి కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, భోగం అనూప్,రవి గౌడ్ పాల్గొన్నారు.

లింగాలగణపురం : మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన గోరిగే క్యాతమ్మ అనారోగ్యం తో మరణించారు. గురువారం వారి పార్థివ దేహానికి దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగా రమేష్, కేమిడి భిక్షపతి , కొయ్యాడ రామలింగం, యెనగందుల భాస్కర్, తుపాకుల వెంకటేష్ ,దీకొండ రాజు , శివరాత్రి ఎల్లన్న, బర్ల అంజయ్య, నల్ల అబ్బసైలు, ఎస్కాపురం ఎల్లయ్య, బండారి ఆంజనేయులు, శ్రీకాంత్, బత్తినీ వేణు, బద్దం సందీప్ రెడ్డి ,పెరబోయిన తిరుమలేష్ ,కొండ్ర ప్రభు , బంద్రానరేష్ ,షాపురం అనిల్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు..

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడికి చెందిన గంట ప్రభాకర్ అనారోగ్యంతో మతి చెందడంతో తోటి స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. 2002 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రభాకర్ కుటుంబానికి గురువారం రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న స్నేహితులకు అండగా ఉండటమే లక్ష్యమని పూర్వ విద్యార్థులు తెలిపారు. స్నేహబంధం అపూర్వమని స్నేహాన్ని కాపాడుకోవడంలో భాగంగానే ఆపదలో ఉన్నవారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా ఉండడంతో గ్రామంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెరుకు చంద్రశేఖర్ గౌడ్, జిలుకర రాజు, నాయిని మహేష్, బండ రామచందర్, అంజటి రాములు, దయ్యాల దేవేందర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో బొందుగుల గ్రామం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ నందు గురువారం లింగాలఘనపురం మండలం నెల్లుట్ల యూత్ కాంగ్రెస్‌నేత దామెర నవీన్ సోదరుడు ఎల్లేష్-అనుష వివాహానికి హాజరైన మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి నూ తన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, లోక్కుంట్ల ప్రవీణ్, కొయ్యాడ రామలింగం, కొయ్యాడ చంద్రం, బుషిగంపల ఆంజనేయులు , గోపాలదాసు ఉపేందర్ , దామెర ప్రభాకర్, గోరిగె రాజు , ఒరుగంటి రాజు , దామెర నాగరాజు , దశరథ తదితరులు ఉన్నారు.

గులాబీరంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు

వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గురువారం ఇరవెన్ను గ్రామం రైతు వేదికలో ఎల్డిసి, దేశ్పాండే ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి పంటపై తీసుకొనవలసిన సస్యరక్షణ చర్యలపై రైతులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ రైతు సదస్సులో ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆర్. ఉమారెడ్డి వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎకరాకు ఐదు నుంచి ఆరు ఏర్పాటు చేయాలన్నారు. ఆ బుట్టలలో పడిన పురుగులను గుర్తించి వాటి నివారణకు క్లోరోపైరీఫాస్ పత్తిపంటపై పిచికారి చేసినట్లయితే గులాబీ రంగు పురుగును పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. పత్తి పంట వేసిన 70 రోజుల తర్వాత ఎటువంటి ఎరువులు, అడుగు మందులు వేయరాదన్నారు. పంట బెట్టకు వేసి వర్షాలు లేని సమయంలో పొటాష్, యూరియా, 19:19:19, ఎఫ్6 వంటి ఎరువులను నీటితో కలిపి పిచికారి చేసినట్లయితే సమర్థవంతంగా పంటలకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ వరంగల్ డాక్టర్ జి.వీరన్న మాట్లాడుతూ ప్రతి పంటలో వచ్చు దోమ తెల్ల దోమ లాంటివి కనిపించినప్పుడు వేప నూనెను 20,30 రోజుల వ్యవధిలో కనీసం రెండుసార్లు పిచికారి చేసినట్లయితే సమర్థవంతంగా నివారించవచ్చు అన్నారు. అధిక సాంద్రతలో ప్రతిసాగు చేసినట్లయితే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఎకరాకు 5 నుంచి 6 ప్రతి విత్తనాల ప్యాకెట్స్ వాడినట్లయితే సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఏడీఏ పరుశరాంనాయక్ మాట్లాడుతూ ప్రతి పంటలో కాంప్లెక్స్ ఎరువులు దుక్కిలోనే వేయాలని పంట పెరుగుదల దశలో 80 కిలోల యూరియా 40 కిలోల పొటాషియం మించి వాడరాదని స్పష్టం చేశారు. ఈ ఎరువులు కూడా దఫాలుగా పంటకు అందించాలని వివరించారు.

దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధి సిహెచ్ .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తగిన రక్షణ దుస్తులు ధరించాలి. అదేవిధంగా కేవలం పత్తిపంటే కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా దృష్టి పెట్టాలి. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న ,కంది వంటి పంటలు సాగు చేసినట్లయితే ప్రతి సంవత్సరం ఒకటే పంట కాకుండా ఈ విధంగా పంటలతో పంట మార్పిడి చేసినట్లయితే పంటలు చీడ పీడ బారిన పడకుండా ఉంటుంది. రైతులు గడ్డి నివారణకు వాడే మందులు పంటలపై వాడు పిచికారి చేసే పురుగుమందులు వీటితో చుట్టూపరిసర ప్రాంతాలు కలుషిత కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్డిసి కంపెని ప్రతినిధి రాఘవరెడ్డి మాట్లాడుతూ రైతులు చీడపీడన బారిన పడక ముందే పంట ఒక స్టేజికి వచ్చిన తరువాత లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసినట్లయితే పురుగు ఉధతిని గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చును.

ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బేర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని రైతులకు తగు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో దేశ్ పాండే సంస్థ ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రాత్రివేళలో ఆర్‌టీసీ ప్రయాణీకుల అవస్థలు

ఒక బస్సులో పనిచేయని టీమ్ - మరోబస్సు టైరు పంక్చర్

రాత్రివేళల్లో గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాణికుల అగచాట్లు



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఒక బస్సుల్లో పని చేయని టీమ్ మెషిన్... ఆ మధ్యలోనే వచ్చిన బస్సుకు ఒక్కసారిగా టైర్ పంచర్ కావడంతో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన తీవ్ర అవస్థలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి 9:15 గంటలకు బచ్చన్నపేట బస్టాండ్ ఆవరణలో చోటుచేసుకుంది. జనగామ డిపోకు చెందిన రెండు బస్సులు ఒకదాని వెనుక ఒకటి బయలుదేరడంతో అధికార నిర్లక్ష్యం అలాగే బస్సుల్లో టిక్కెట్లు జారీ చేసే అధికారి వైఫల్యంతో తాను తీసుకోవాల్సిన టిమ్మును అతని పర్యవేక్షణ అలాగే జారీ చేసిన అధికార నిర్లక్ష్యంతో జనగామ నుండి బచ్చన్నపేట వరకు వచ్చిన క్రమంలో అతని టీమ్ పని చేయలేదు.అలాగే అంతకుముందు పదినిమిషాల ముందు వచ్చిన బస్సుల్లో ఉన్న 60 మంది ప్రయాణికులు బస్సు కూడా ఒక్కసారిగా పంచర్ కావడంతో రెండు బస్సులలో ఉన్న ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు చేరకోవడంలో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ ఆదేశాల మేరకు మండల నాయకులు, కార్యకర్తలు రైతు రుణమాఫీ గూర్చి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై నెలలో రైతుబంధు రూ.7,500 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇవ్వకుండా రుణమాఫీ పేరుతో ఆరు వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి, అరచేతిలో వైకుంఠం చూపించారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలైన గ్యాస్ సబ్సిడీ, మహాలక్ష్మి, తులం బంగారంతో కల్యాణలక్ష్మి పథకాలను అమలు చేయలేదని విమర్శించారు. అమలు చేయలేని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కారణాలను వెతుకుతూ, ప్రజలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు.

ఈ విషయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాశీనాథం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, నాయకులు ఎండి నాయీం, కోదాడ దయాకర్ రావు, చిన్నాల రాజబాబు, సుధాకర్, కందికట్ల స్వామి, సంతోష్ గౌడ్, బందెల బాలరాజు, పాల్గొన్నారు.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా సంక్షేమాధికారి జేఎం స్వర్ణలత లెనినా

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించిన ప్రతిభావంతులైన 5-18 సంవత్సరాలలోపు బాల బాలికల నుండి ప్రధాన మంత్రి బాల పురస్కారాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి జెఎం స్వర్ణలత లెనినా గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దరఖాస్తులను పిల్లలే నేరుగా సమర్పించవచ్చని, లేదా వారి తరపున తల్లితండ్రులు, సంబంధీకులు లేదా పౌరులెవరైనా దరఖాస్తులను సమర్పించవచ్చున్నారు. అలాగే వివిధ సందర్భాల్లో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించిన పిల్లల తరపున పిల్లల హక్కులు, వారి సంరక్షణ కొరకు కషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. అదేవిధంగా వివిధ నూతన ఆవిష్కరణలు, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి, శాస్త్ర, సాంకేతిక అంశాలలో,రంగాల్లో అసమాన ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన 5-18 సంవత్సరాల లోపు వయస్సున్న చిన్నారులు కూడా ఈఅవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఈదరఖాస్తులు కేవలం ఆన్లైన్ విధానంలో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు.అర్హులైన వారు https://awards.gov.in వెబ్ సైట్ లో ఆగష్టు 31 లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇట్టి దరఖాస్తులలో సమాచారం కొరకు బాల రక్షాభవన్ ములుగు నందు లేదా 9440615158 నెంబర్ కి సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.

పిల్లలకు మొదటి గురువు అంగన్‌వాడీ టీచర్: సీడీపీవో

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీటీచర్స్‌తో గురువారం ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించి బదిలీపై నర్సంపేట ప్రాజెక్టుకు వచ్చిన సిడిపిఓ మధురిమ, ఏసి డీపీఓ హేమలత, సూపర్‌వైజర్ పద్మలత, అరుణ, జయరాణి, ఈశ్వరి లను అంగన్‌వాడీ టీచర్లు సన్మానించారు. అనంతరం సీడీపీవో మధురిమ మాట్లాడారు. పిల్లలకు మొదటి ఉపాధ్యాయురాలు అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత అంగన్‌వాడీ టీచర్ ఫ్రీ స్కూల్ నుండి ప్రైమరీ స్కూల్‌కు చేర్చే విధంగా చూడాలన్నారు. అంగన్‌వాడీలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికరమైన ఆహారం అందించి రాబోయే తరాలను బలవర్ధులుగా తయారు చేయడంలో మొదటి పాత్ర మన ప్రాజెక్టుదేనన్నారు. ఈకార్యక్రమంలో ఎల్ డి సి రమ, నల్లబెల్లి, దుగ్గొండి మండల అంగన్‌శాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

నవతెలంగాణ - నెక్కొండ

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగారావు కోరారు. ప్రాథమిక పాఠశాలల తనిఖీలో భాగంగా నెక్కొండ మండలం అప్పలరావుపేట ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ, వెంకటాపురం , ప్రాథమిక పాఠశాలలను గురువారం నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.రంగారావు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ రకాల మూల్యాంకనాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి వారి సామర్థ్యాలను నమోదు చేయాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంట సీఆర్‌పీ శ్రీనివాసచారి పాల్గొన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- నెక్కొండ

నిర్భయ లాంటి ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన ఈ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని నెక్కొండ సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అన్నారు. నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా నాయకురాలు కనుకుల దేవపాల, కన్నా శంకర్, నీరటి రజిత, సింగం వెంకటలక్ష్మి, రేణుక, ఎల్లమ్మ , మోగపోతుల సావిత్రి, దూలం రజిత, కనుకుల సుగుణమ్మ, ముత్యాల శ్రీలత, పిట్టల బుచ్చమ్మ బుజ్జి కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీపీఎస్ జిల్లా కో కన్వీనర్ గా యాలాద్రి నియామకం

నవతెలంగాణ -పర్వతగిరి

తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన దబ్బెట యాలాద్రిని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య గురువారం నియమించినట్లు ఈసందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు.నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అధునాతన టెక్నాలజిస్ పై అవగాహన

నవతెలంగాణ-చెన్నారావుపేట

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం లో చదువుతున్న విద్యార్థులకు జయముఖి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అధునాతన టెక్నాలజీ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అధునాతన టెక్నాలజీ అయిన సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, ఐఓటి నానో టెక్నాలజీ గురించి అవగాహన కల్పించి ఇఓట్ ప్రాజెక్టు ప్రదర్శించి వాటిని ఇంటిలో, పంట పొలాల్లో ఎలా వాడుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ అడ్వయిజర్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఎస్ గౌతమీ, శ్రీధర్ ,స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన తుంగ వెంకటయ్య ఇటీవల మృతి చెందగా గురువారం ఆనిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ పోకల శంకర్ బియ్యం ఆర్థికసాయంగా అందించారు. ఈకార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రామచందర్, నాయకులు చెనమాల నరసయ్య, గొల్ల మోహన్, ఐలమ్మ, సారయ్యలు పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు



జేఎం స్వర్ణలత లేనినా జిల్లా సంక్షేమ అధికారిని

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు అందివ్వబడతాయని జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనినా అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రెండవ రోజు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలీంకో హైదరాబాదు సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను గుర్తించుట కొరకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎం స్వర్ణలత లేనిన జిల్లా సంక్షేమ అధికారిని ములుగు హాజరై మాట్లాడుతూ గోవిందరావుపేట, తాడ్వాయి ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుట కొరకు అవసరమై నటువంటి సహాయ ఉపకరణాలను గుర్తించుటకై రెండవ రోజు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థమై రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా జిల్లాలో ప్రత్యేకంగా మూడు క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, ములుగు, పస్రా, ఎటునాగారం ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి శిబిరాలను ఉపయోగించుకొని దివ్యాంగులు అందరూ హాజరై వారికి అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు. ఈ శిబిరంలో అర్హులైన దివ్యాంగులు అందరికీ అవసరమైనటువంటి పరికరాలను గుర్తించి ఆలెంకో సంస్థ ద్వారా వారికి అందివ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఈ సందర్భంగా జవహర్ రెడ్డి ఎంపీడీవో గోవిందరావుపేట,ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్, సిడిపిఓ మల్లీశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, ఎంపీఓ శరత్, ఎపీఓ ప్రసూనరాణి, ఎపీయం నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది,జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారి సురేష్‌కు సన్మానం

శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు, సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు గురువారం ములుగు జిల్లాకు నూతనంగా జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సురేష్‌ని నియోజకవర్గ కో-ఆర్డినేటర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రైతుల యొక్క ఇబ్బందులను తెలుసుకుని వారికి అందుబాటులో ఉంటూ, ఎల్లప్పుడూ వారికి మీసహాయ-సహకారాలు అందించాలని కోరారు. వారితో పాటు జిల్లాలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పట్టణ సీనియర్ నాయకులు, అనుబంధసంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నవతెలంగాణ - పర్వతగిరి



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం లోని వడ్లకొండ, పర్వతగిరి గ్రామాలను సందర్శించారు. వడ్లకొండ గ్రామంలో పెద్దమ్మ గుడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే పర్వతగిరి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ఎస్టీ హాస్టల్ రోడ్డుకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో బాగంగా మండలం లోని అన్ని గ్రామాల్లో సైతం మొక్కలు నాటారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలు, ప్లాస్టిక్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ రెండు గుంతల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించు కోవాలని మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, పంచాయతీ కార్యదర్శులు సునీల్, రఘు, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, వివోఏ లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ములుగు



రెగ్యులర్ పాఠశాల చదువుపై ఆసక్తి ఉండి, చదవడానికి అవకాశం లేని విద్యార్థుల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సార్వత్రిక విద్యను నిరుద్యోగులు, చిరుద్యోగులు, గృహిణులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు బాలుర ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్ గురువారం పేర్కొన్నారు. గ్రామాలలో పాఠశాల విద్య అభ్యసించడానికి వీలుగాని వారికోసం నిర్వహించబడుతున్న ఓపెన్ స్కూల్ విద్యావిధానాన్ని ములుగు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి యొక్క విద్యాభిలాషను నెరవేర్చుకోవాలని ఆయన తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాల కోసం 10 సెప్టెంబర్ 2024 లోపు అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 10 తర్వాత అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల కొరకు పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ను 9948427050 నెంబర్ లో లేదా పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - పర్వతగిరి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చింత నెక్కొండ వైద్యాధికారి డాక్టర్ నవ్య తెలిపారు. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం రోగులకు తగిన మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, పంచాయతీ కార్యదర్శి సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, ఆశా కార్యకర్తలు రమాదేవి, పద్మ, ధనలక్ష్మి, రమ, సిబ్బంది మమత తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన బట్ట సతీష్ కుటుంబానికి గురువారం శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు 25 కిలోల బియ్యాన్ని రూ.2500 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మునిగల నరేష్ సాంబులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందించడంలో శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు గుండారపు రమేష్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.